# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
16-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 135
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, శుక్రవారం, తిథి : త్రయోదశి ఉ.08.40 వరకు, నక్షత్రం: కృత్తిక , మ : 03.07 వరకు, వర్జ్యం: తె.07.59-09.40 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.22-09.14 వరకు, రాహుకాలం: ఉ.10.39-12.16 వరకు




## బిపర్ జాయ్ బీభత్సం

ఈదురుగాలులతో కూడా వర్ష బీభత్సం

జామ్‌నగర్‌లో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి

ప్రజలను రక్షించేందుకు రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

అహ్మదాబాద్, జూన్ 15 : బిపర్ జాయ్ తుపాన్ గుజరాత్ తీరాన్ని వణికిస్తోంది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్ జాయ్ తుపాను తీరం వైపు దూసుకొస్తోంది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది. జామ్‌నగర్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 5గురు ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్‌డిఆర్ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ..మిగతా 2లో

## 22న అమరవీరుల స్మారకం ప్రారంభం

సిఎస్, డిజిపిలతో కలసి పనులు పరిశీలించిన వేముల 2



దేశం మారాల్సిన సమయం వచ్చేసింది : సీఎం కేసీఆర్

# జనం గెలిచే రాజకీయాలు చేయాలి



వివరాలు.. 2లో

లక్ష్యం లేని దేశం ఎక్కడకు వెళ్తొంది..? ఈ విషయం ఆలోచిస్తే నాకు భయమేస్తోంది.. జనాభా విషయంలో మనం చైనాను కూడా దాటేశాం.. దేశంలో ఎలాగైనా ఎన్నికల్లో గెలవడం లక్ష్యంగా మారింది.. ఎన్నికల రాజకీయ తంత్రంలో దేశం చిక్కుకుపోయింది. ప్రతి ఎన్నికలోనూ నేతలు కాదు.. జనాలు గెలవాలి. ఎన్నికల్లో జనం గెలిస్తే సమాజమే మారుతుంది. జనం చంద్రుడు, నక్షత్రాలు కోరడం లేదు.. నీళ్లు ఇవ్వమని కోరుతున్నారు..

– బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

దేశమంతా తెలంగాణ మోడల్ అమలు కావాలి

దేశంలో మార్పునకు మహారాష్ట్ర నుంచే నాంది పలకాలి

సాగు, తాగునీరు, విద్యుత్ అందరికీ అందాల్సిందే

మహారాష్ట్రలో తాగునీటికి ఇంత కటకటా

దేశంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గల్లీకి తెలంగాణ పథకాలు విస్తరిస్తా

రైతులు బలహీనులు కాదు... దేశాన్ని నడిపే శక్తులు

నాగపూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభంలో కేసీఆర్

## ఒడెసాపై ఆగని రష్యా క్రూయిజ్ దాడులు



వివరాలు.. 2లో



## మతమార్పిడి వ్యతిరేక చట్టం రద్దుకు ఒకే

సావర్కర్, హెడ్గేవార్‌ల పాఠ్యాంశాల తొలగింపు

బిజెపి ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష

కేబినేట్‌లో పలు నిర్ణయాలకు ఆమోదం



## బండిని మార్చేది లేదు 2

సోషల్ మీడియాలో కొందరు అబద్దాల ప్రచారం

మీడియా సమావేశంలో ఖండించిన తరుణ్ చుగ్



## చల్లారని హింస..

మణిపూర్‌లో మంత్రి నివాసానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు

తొమ్మిది మంది మృతి.. మరో పది మందికి తీవ్రంగా గాయాలు 2

## మా పథకాలను కేసీఆర్ కాపీ కొడుతుండు

కర్నాటక తరహాలో పేదలకు పథకాలు అమలు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఉమ్మడి ఆదిలాబాద్‌లో 8 స్థానాలు గెలుస్తాం

పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్



హైదరాబాద్, జూన్ 15 (మనం న్యూస్): కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితేనే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి రాగానే కర్ణాటకలోమాదిరి హామీలన్నీ కాంగ్రెస్ అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణలో కూడా మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పిస్తామన్నారు. మా ..మిగతా 2లో

# తెలంగాణకు దిక్సూచి సిద్దిపేట

వివరాలు.. 3లో



అన్నింటికీ స్ఫూర్తి ఇక్కడి నుండే

తెలంగాణకు జన్మనిచ్చిన గడ్డ

మాలాంటోళ్ల అసూయపడే అభివృద్ధి

ఐటి హబ్ విస్తరణకు కృషి చేస్తా

త్వరలోనే మరిన్ని ఉద్యోగాలు

రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్

రాబోయే ఎన్నికల్లో రికార్డులు బద్దలు కావాలె



## ఐటి రంగంలో అద్భుత ప్రగతి

రాష్ట్రం వచ్చినందునే అభివృద్ధి

ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్‌దే గెలుపు

లోకల్ యూత్‌కు ఉద్యోగాలు రావాలనే ఐటి టవర్స్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

వివరాలు.. 3లో

## రెండోరోజూ కొనసాగిన ఐటీ సోదాలు

ఐటి అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే మర్రి

వ్యాపారాలు చేసుకోకూడదా అని ఎదురుప్రశ్న

లెక్కల్లో తేడా వుంటే టాక్స్ కట్టించుకోవాలని సూచన



హైదరాబాద్, జూన్ 15 (మనం న్యూస్) : బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కంపెనీలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో రెండో రోజు ఐటీ అధికారులు సోదాలు కొనసాగాయి. ఈ సందర్భంగా మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాపారం చేస్తున్నప్పుడు ..మిగతా 2లో



## కరోనాను మించిన వైరస్ మీరే

మీ పాలన పోతేనే ప్రజలకు శాంతి

కేసీఆర్‌పై విమర్శలు గుప్పించిన షర్మిల

హైదరాబాద్, జూన్ 15 (మనం న్యూస్) : కరోనా కంటే మించిన వైరస్‌లు వస్తాయని జ్యోస్యం చెప్పే దొర.. తెలంగాణ సమాజాన్ని పట్టి పీడించే మీ కంటే పెద్ద వైరస్ ఏది రాదు లే !.అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల విమర్శలు గుప్పించారు. ప్రతీ రోజు ఏదోఒక అంశంపై సీఎంను షర్మిల ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా... నిమ్స్ ఆస్పత్రి విస్తరణకు కేసీఆర్ శంకుస్థాపన చేయడంపై విమర్శలు ..మిగతా 2లో

### మంచిమాట

అడ్డంకులకు కృంగిపోయేవారికి ఎప్పుడూ అపజయమే వరిస్తుంది. విజయం లభించాలంటే వాటినే అనుభవాలుగా మార్చాలి.

శుభోదయం

# జనం గెలిచే రాజకీయాలు చేయాలి

నాగ్‌పూర్, జూన్ 15 (మనం న్యూస్): దేశమంతా తెలంగాణ మోడల్ అమలయ్యే వరకు పోరాడుతూనే ఉంటానని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు. భారతదేశంలో మార్పునకు మహారాష్ట్ర నుంచే నాంది పలకాలని పిలుపునిచ్చారు. దేశంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గల్లీకి వెళ్లి తెలంగాణ పథకాలు వివరిస్తాం అని స్పష్టం చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీని ప్రారంభించిన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రైతులు బలహీనులు కాదు.. దేశాన్ని నడుపుతున్న బలమైన శక్తులు అని కేసీఆర్ ప్రశంసించారు. రైతులను అవమానించే వారికి తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతు పార్లమెంట్‌లో చట్టాలు చేయలేడా? అని ప్రశ్నించారు. దేశంలో 48 శాతం మంది రైతులే ఉన్నారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తే 60 శాతం మందికి ఉపాధి లభిస్తుంది. సరిపడా సాగునీరు, విద్యుత్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. మహారాష్ట్ర బ్జడెట్ రూ. 10 లక్షల కోట్లకు చేరాలి. మధ్యప్రదేశ్‌లో కూడా బీఆర్ఎస్ రావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని కేసీఆర్ తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలోని అవినీతిని పారద్రోలాలా.. వద్దా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను డిజిటలైజ్ చేసి అవినీతికి అడ్డుకట్ట వేశాం. తెలంగాణలో పండిన పంటంతా ప్రభుత్వమే కొంటోంది. పంట సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నాం. ఉచిత విద్యుత్, ఉచిత నీరుతో తెలంగాణలో సాగును పండుగలా మార్చాం. ఇప్పుడు తెలంగాణ వరి ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటేసింది. అంతేకాకుండా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేసి రైతులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటున్నామని కేసీఆర్ వివరించారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా తాగునీరు అందిస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. తాగునీటి కోసం బిందెలు పట్టుకుని తిరిగే పరిస్థితి తెలంగాణలో ఎక్కడా లేదు. తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రమే ఇన్ని సాధిస్తే.. మహారాష్ట్ర ఎందుకు సాధించదు..? తెలంగాణలా చేస్తే మహారాష్ట్ర దివాలా తీస్తుందని కొందరు మరాఠా నేతలు అంటున్నారు. తెలంగాణ తరహాలో చేస్తే మరాఠా నేతలు దివాలా తీస్తారు.. ప్రజలు దీపావళి జరుపుకుంటారు. రైతులు తలచుకుంటే ఏదైనా చేయగలరు. ఎలాంటి మార్పునైనా సాధించగలరు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్రలో తెలంగాణ నమూనా పాలన వచ్చే వరకు బీఆర్ఎస్ పోరాడుతుంది. మహారాష్ట్రలో అనేక మంది నేతలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. మహారాష్ట్రలో త్వరలోనే పరివర్తన వస్తుంది.. అది దేశమంతా పాకుతుంది. నాగ్‌పూర్‌లో ఆఫీసు ప్రారంభించుకున్నాం. ఔరంగాబాద్, పుణెలోనూ త్వరలో పార్టీ ఆఫీసులను ప్రారంభిస్తాం అని కేసీఆర్ తెలిపారు. దేశం మారాల్సిన సమయం వచ్చేసింది.. ఆలోచన తీరు మారకపోతే ఎన్నికలు ఎన్ని వచ్చినా ఎలాంటి మార్పురాదు అని కేసీఆర్ పేర్కొన్నారు. లక్ష్యం లేని దేశం ఎక్కడకు వెళ్తొంది..? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ విషయం ఆలోచిస్తే నాకు భయమేస్తోంది. జనాభా విషయంలో మనం చైనాను కూడా దాటేశాం. దేశంలో ఎలాగైనా ఎన్నికల్లో గెలవడం లక్ష్యంగా మారింది. ఎన్నికల రాజకీయతంత్రంలో దేశం చిక్కుకుపోయింది. ప్రతి ఎన్నికలోనూ నేతలు కాదు.. జనాలు గెలవాలి. ఎన్నికల్లో జనం గెలిస్తే సమాజమే మారుతుంది. జనం చంద్రుడు, నక్షత్రాలు కోరడం లేదు.. నీళ్లు ఇవ్వమని కోరుతున్నారు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రం అని కేసీఆర్ తెలిపారు. కానీ అలాంటి మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో 8రోజులకు ఒకసారి తాగునీరు వస్తుంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ప్రజల స్థితిగతులు మారలేదు. మహారాష్ట్ర సంగతి పక్కకు పెట్టండి.. దేశ రాజధాని ఢిల్లీలోనూ అదే దుస్థితి. గంగా, యమునా డెల్టా ప్రాంతమైన ఢిల్లీలోనూ ఇదే దుస్థితి ఉంది. ఢిల్లీలో తాగునీరే కాదు.. విద్యుత్ కొరత సమస్య కూడా ఉందని కేసీఆర్ తెలిపారు. మహారాష్ట్రలో అనేక పార్టీల నుంచి సీఎంలు వచ్చారని పేర్కొన్న కేసీఆర్.. ఈ రాష్ట్ర పరిస్థితులను మాత్రం ఏ సీఎం కూడా మార్చలేదన్నారు. ఇప్పటికైనా జనం గెలిచే రాజకీయాలు చేయాలి. ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఓడింది.. కాంగ్రెస్ గెలిచింది. పరిస్థితుల్లో మార్పు రానప్పుడు ఎవరు గెలిచి ఏం ప్రయోజనం..? ప్రస్తుతం మన దేశంలో దళితుల పరిస్థితి ఏంటి..? ఎస్సీల పరిస్థితులు మారనంత కాలం దేశం



అభివృద్ధి చెందదు. బరాక్ ఒబామా అధ్యక్షుడు అయ్యాకే అమెరికాలో పాప ప్రక్షాళన జరిగింది. దేశంలో దళితుల, ఆదివాసీల ఉద్ధరణ జరిగి తీరాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికీ వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని కేసీఆర్ చెప్పారు. ప్రపంచంలో భారత్‌లోనే ఎక్కువ శాతం సాగు యోగ్యమైన భూమి ఉంది. మనం తలుచుకుంటే దేశంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వొచ్చు. భగవంతుడు ఎన్నో వనరులు సమృద్ధిగా ఇచ్చినా ప్రజలకు ఎందుకీ కష్టాలు. జల విధానం సమూలంగా మారితేనే మార్పు సాధ్యమవుతుంది. విద్యుత్ విషయంలోనూ ఎన్నో సమస్యలు ఉన్నాయి. దేశంలో బొగ్గుకు కొరత లేదు, అయినా విద్యుత్ సమస్య ఉంది. దేశంలోని బొగ్గుతో 150 ఏండ్లు విద్యుత్ ఇవ్వొచ్చని కోల్ ఇండియానే చెప్పింది. వ్యవసాయానికి సరిపడ కరెంట్ ఇవ్వడం లేదు. గతంలో తెలంగాణలో మహారాష్ట్ర కంటే ఎక్కువగా రైతు ఆత్మహత్యలు జరిగేవి. ఇప్పుడు తెలంగాణలో సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ లభిస్తోంది. పుష్కలంగా సాగునీరు కూడా అందిస్తున్నాం. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిపోయాయని కేసీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె కేశవరావు, బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మతమార్పిడి వ్యతిరేక చట్టం రద్దుకు ఓకే

బెంగళూరు, జూన్ 15 : గత బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిన మత మార్పిడి వ్యతిరేక చట్టాన్ని కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. బిజెపి నిర్ణయాలను సమీక్షించా లని కూడా నిర్ణయించింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం జరిగిన కేబినెట్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంది. మత మార్పిడి వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం చేసిన చట్టాలన్నింటినీ సమీక్షించి అవసరమైతే రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. పాఠశాల స్థాయి హిస్టరీ సిలబస్‌తో పాటు వ్యవసాయ మార్కెట్‌లపై చట్టం కూడా మార్పులకు సిద్ధరామయ్య కేబినెట్ గురువారం ఆమోదిం చింది. గత నెలలో కర్ణాటకలో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన తర్వాత.. గత బీజేపీ ప్రభుత్వ విధానాలను సమీక్షించనున్నట్లు కొత్త ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే, వాటిని సరిదిద్దుతామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర లా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్‌కే పాటిల్ కేబినెట్ సమావేశం అనంతరం తెలిపారు. గతేడాది మేలో అప్పటి బీజేపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా మత మార్పిడికి వ్యతిరేకంగా చట్టం చేసింది. సెప్టెంబర్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మైనార్టీలను వేధించే సాధనమే మతమార్పిడి వ్యతిరేక చట్టమని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వాదించాయి. ఈ చట్టాన్ని సిద్ధరామయ్య బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించారు. మన చట్ట ప్రోత్సహాల ద్వారా బలవంతపు మతమార్పిడిని ఆపగలదు.. అలాంటప్పుడు కొత్త చట్టం అవసరమేంటీ? మైనార్టీలను బెదిరించడం, వేధించడం కోసమే ఈ చట్టం అని సిద్ధరామయ్య అన్నారు. ఈ విషయం కోర్టు దాకా వెళ్లింది. మతస్వేచ్ఛను ఉల్లంఘించడమే కొత్త చట్టం అని క్రైస్తవ సంస్థలు వాదించాయి. మరోవైపు బీజేపీ సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపకులలో ఒకరైన వీర సావర్కర్, కేబీ హెడ్గేవార్‌ల అధ్యాయాలను పాఠశాల చరిత్ర పుస్తకాల నుంచి తొలగించాలని కేబినెట్ నిర్ణయించిందని పాటిల్ చెప్పారు. గతేడాది పాఠశాల విద్య సెలబస్‌లో ఆ రెండు అధ్యాయాలు జోడించబడ్డాయి. దానితో పాటు పాఠశాల సిలబస్‌లో బీజేపీ ప్రభుత్వం చేసిన అన్ని మార్పులను కూడా తిప్పికొట్టారు. పాఠశాలలు, కళాశాలల్లో శ్లోకంతోపాటు రాజ్యాంగ ప్రవేశికను తప్పనిసరిగా చదవాలని మంత్రివర్గం నిర్ణయించిందని పాటిల్ చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన చట్టం స్థానంలో వ్యవసాయ మార్కెట్ల (ఏపీఎంసీ)పై కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించింది.

## చల్లారని హింస..

ఇంఫాల్, జూన్ 15 : గిరిజనులు వర్సెస్ గిరిజనేతరుల వ్యవహారంతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ చాలా రోజులుగా అట్టుడికిపోతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అక్కడి ఉద్రిక్త పరిస్థితులు ఇప్పట్లో సద్దుమనిగేలా కనిపించడం లేదు. తాజాగా బుధవారం మరోసారి హింస చెలరేగింది. ఇంపాల్ ఈస్ట్, కాంగ్పోక్పి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న అగిజంగ్ గ్రామంలో కాల్పుల ఘటన జరిగింది. ఇందులో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా.. మరో పది మంది వరకూ తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో ఇంపాల్ వెస్ట్ ప్రాంతంలో గల రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి నెమ్చా కిపిజెన్ అధికారిక నివాసంపై కొందరు దుండగులు దాడి చేసి నిప్పంటించారు. ఈ ఘటన బుధవారం సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. ఘటన సమయంలో మంత్రి ఇంట్లో లేరని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న భద్రతా బలగాలు అక్కడికి చేరుకుని దుండగుల కోసం గాలింపు చేపడుతున్నారు. నివేదికల ప్రకారం ఖమెన్లోక్ గ్రామంలో దుండగులు అనేక ఇళ్లను తగలబెట్టారు. హింసాత్మకమైన ఈశాన్య రాష్ట్రంలో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా భద్రతా సిబ్బంది హైరిస్క్ ప్రాంతాల్లో గస్తీ కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా, గత 24 గంటల్లో తెంగ్నౌపాల్, ఇంఫాల్ తూర్పు జిల్లాల నుండి తుపాకీలతో పాటు 63 మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మణిపూర్ భద్రతా సలహాదారు కుల్దీప్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు మొత్తం 1,040 ఆయుధాలు, 13,601 మందుగుండు సామాగ్రి, 230 రకాల బాంబులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో సాధారణ ఉదయం 5 నుండి సాయంత్రం 6 గంటల వరకు కర్ఫ్యూ ఉండగా.. ప్రస్తుతం ఆ సమయాన్ని ఉదయం 5 నుండి ఉదయం 9 గంటల వరకు కుదించారు. మణిపూర్లోని 16 జిల్లాల్లో 11 జిల్లాల్లో కర్ఫ్యూ అమలులో ఉంది, మొత్తం ఈశాన్య రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.

## 22న అమరవీరుల స్మారకం ప్రారంభం

హైదరాబాద్, జూన్ 15 (మనం న్యూస్): ఈ నెల 22న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా అమరవీరుల స్మారక స్థూపం ప్రారంభించనున్నారు. దీంతో ఇక్కడ జరుగుతున్న పనులను రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వగురువారం ఈ రోజు పరిశీలించారు. అమరవీరుల స్మారకం నిర్మాణం పనులను పర్యవేక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి వేముల ఆదేశించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లతో పాటు తాత్కాలిక రూట్ మ్యాప్‌పై మంత్రి ఉన్నతాధికారులతో చర్చించారు. సచివాలయ ప్రాంగణంలో మాత్రమే అన్ని వాహనాలకు పార్కింగ్ ఉండేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఐదు వేల మందికి పైగా జానపద కళాకారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. సీటింగ్ ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళిక తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. జీఏడీ కార్యదర్శి శేషాద్రి, ఆర్అండ్‌బీ కార్యదర్శి శ్రీనివాసరాజు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, సాంస్కృతిక శాఖ సంచాలకులు హరికృష్ణ, ఈఎన్‌సీ ఆర్ అండ్ బీ గణపతిరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మా పథకాలను కేసీఆర్ కాపీ కొడుతుండు

(మొదటిపేజీ తరువాయి)

పథకాలను కేసీఆర్ కాపీ కొట్టాలని చూస్తున్నారని.. అయినా తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను నమ్మరన్నారు. ఆదిలాబాద్‌లో 8 అసెంబ్లీ స్థానాలు మీరు గెలిపించండి.. రాష్ట్రంలో 80 అసెంబ్లీ స్థానాలు గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా.. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మకు జన్మదిన కానుక ఇద్దాం అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రేవంత్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్నను జోకుడు రామన్న అంటే బాగుంటదని విమర్శలు గుప్పించారు. జోగు రామన్న చెల్లని రూపాయని కేసీఆర్ నిర్ణయించారని.. అందుకే జోగు రామన్నకి మళ్లీ మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ఆదిలాబాద్‌కు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. ఆదిలాబాద్ జిల్లాను కాంగ్రెస్ దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణశాఖ మంత్రి ఉన్నా అక్కడి ప్రజలకు ఇల్లు రాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకునే పేదలకు రూ.5లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డల కష్టాలు తీరుస్తామని ఆయన స్పష్టం



చేశారు. షాద్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి షాద్‌నగర్ ప్రజలు రెండుసార్లు మోసపోయారన్నారు. కర్ణాటకలో బీజేపీ ఎన్ని కుయుక్తులు చేసినా ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో కూడా కేసీఆర్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని.. నిత్యం ప్రజల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## బండిని మార్చేది లేదు

న్యూఢిల్లీ, జూన్ 15 : ఈ నెల 25న బీజేపీ జాతీయా ధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించనున్నారని తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని మార్చేది లేదని బీజేపీ జాతీయ నాయకత్వం స్పష్టత ఇచ్చిందన్నారు. గురు వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్‌లో జరిగే భారీ బహిరంగ సభలో నడ్డా పాల్గొననున్నారని తెలిపింది. అతి త్వరలో అమిత్ షా పర్యటన కూడా ఖరారు కానుందని వెల్లడించారు. వాయిదా పడిన పర్యటనను ఖమ్మంలోనే కొనసాగించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. నేతలంతా సమిష్టిగా కలిసి ఎన్నికల సమరంలో ఉంటారని తరుణ్ చుగ్ పేర్కొన్నారు. పార్టీలో ముఖ్య నేతలు అందరికీ కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. రాష్ట్ర నాయకత్వం సమిష్టిగానే పనిచేస్తుందని తరుణ్ చుగ్ వెల్లడించారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేక సామాజిక మాధ్యమాల్లో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్నడం అభూత కల్పనగా కొట్టిపడేశారు. నితీష్ నేతృత్వంలో విపక్షాల భేటీకి కాంగ్రెస్‌తో పాటు తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా హాజరవుతున్నారన్నారు. దీనికి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారన్నారు. పై స్థాయిలో అంతా కలిసి పని చేస్తారని.. రాష్ట్రానికి వచ్చేసరికి విమర్శలు చేసుకుంటారన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌ల సంస్కృతి ఇదేనన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీ టీంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో బీ టీంగా, కొన్నిసార్లు సి టీంలో కూడా కాంగ్రెస్ పార్టీనే పోటీ పడుతోందని తరుణ్ చుగ్ అన్నారు.

## మండుతున్న ఎండలు

హైదరాబాద్, జూన్ 15 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. మరో మూడు రోజుల పాటు ఎండలుంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మరికొన్ని జిల్లాల్లో వడగాలు వీస్తాయని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వీస్తాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహమూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో గాలులు వీస్తాయని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వడగాలు వీచే అవకాశాలున్నాయని వివరించింది. అదే సమయంలో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది.

## బిపర్ జాయ్ బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్టు ప్రకటించింది. 'తుపాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్‌కోట్‌లో 2 టీమ్స్, జామ్‌నగర్‌లో ఓ టీమ్ సిద్ధంగా ఉంది. వీటితో పాటు 45 రిజర్వ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశాం. ఇళ్లు ధ్వంసం కాకుండా చూడడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 36 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎన్డీఆర్ఎఫ్ వెల్లడించింది.సాయంత్రం 4 నుంచి 8 గంటల మధ్య పాకిస్థాన్ తీరం సమీపంలోని కచ్‌లో ఉన్న పోర్టు వద్ద అది కేంద్రీకృతమవుతుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం గుజరాత్ తీరానికి 200 కిలోమీటర్ల దూరంలో బిపర్‌జాయ్ తుపాను పయణిస్తున్నదని తెలిపింది.దీంతో గుజరాత్ తీర ప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. తుపాను ప్రభావంతో గుజరాత్ తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుపాను భారీ విధ్వంసం సృష్టించనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే 70 గ్రామాలకు చెందిన 75 వేల మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. త్రివిధ దళాలు సహా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు.తుపాన్ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలను పాటించాలని ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నిఖిల్ ముధోల్కర్ విజ్ఞప్తి చేశారు. బిపర్ జాయ్ తుపాన్ ప్రభావంతో ప్రస్తుతం తీర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని చెప్పారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షిస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో సైనిక బలగాలను మోహరించామని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారీ షిప్స్‌ని పంపించింది. కొందరు గర్భిణిల పరిస్థితి విషమంగా ఉండటం వల్ల ఆసుపత్రులకు తరలించారు. దాదాపు 15 ప్రాంతాల్లో రిజర్వ్ టీమ్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. 25 ఏళ్ల తర్వాత గుజరాత్ తీరాన్ని దాటబోతున్న తొలి తుపాను బిపర్జోయ్. గుజరాత్ తర్వాత రాజస్థాన్‌కు చేరుకునే అవకాశం కూడా ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ తుఫాను గత 10 సంవత్సరాల్లో తుపానుల రికార్డును బద్దలు కొట్టనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బిపర్జోయ్ తుపాను వల్ల ఇప్పటి వరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుపాను బిపర్జోయ్.. వేగంగా తీవ్ర తుపానుగా మారింది. జూన్ 16న రాజస్థాన్ చేరుకునే అవకాశం ఉంది. ఐఎండీ ప్రకారం గరిష్ట గాలి వేగం 125 135 కిలోమీటర్ల వేగం నుంచి 150 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రాణనష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడుతున్నాయి.

## రెండోరోజూ కొనసాగిన ఐటీ సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

ఐటి వాళ్ళు వస్తారు... చెక్ చేసుకుంటారని అన్నారు. మేము చెప్పేది చెబుతాం వాళ్ళు అడిగేది అడుగుతారు.. నా లెక్కలు క్లియర్‌గా ఉన్నాయి కడిగిన ముత్యంలా వస్తాం అని చెప్పుకొచ్చారు. ఐటీ సోదాలు ఎన్ని రోజులు జరిగినా సహకరిస్తామన్నారు. మోదీది కొత్త రాజ్యాంగామా..? తాము వ్యాపారం చేయోద్దా అని ప్రశ్నించారు. భూములు కొనడం, అమ్మడం కూడా తప్పా అని ప్రశ్నించారు. ఐటి అధికారులు తనకు అవార్డ్ ఇచ్చి వెళ్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు రూ.150 కోట్ల వరకు ట్యాక్స్ కట్టినట్లు చెప్పారు. మా ఉద్యోగులను ఐటీ అధికారులు కొడుతున్నారని తెలుస్తోందన్నారు. తిరిగి దాడి చేయటం మాకు తెలుసు.. వాళ్ళ ప్రవర్తన మితి మీరితే మాకు కూడా తిరగబడడం తెలుసు. లెక్కల్లో తేడాలు ఉంటే డబ్బులు కట్టించుకోవాలన్నారు. పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తానని మర్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. కాగా... రెండో రోజు కూడా మర్రి జనార్ధన్ రెడ్డికి చెందిన జేసీ బ్రదర్స్ షోరూమ్స్‌తో పాటు అమీర్‌పేట్‌లోని కార్పొరేట్ ఆఫీసులో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. జేసీ స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేసీ బ్రదర్స్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మర్రి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేర్లతో మర్రి పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మర్రి జనార్ధన్ రెడ్డికి చెందిన కొత్తూరు పైపుల కంపెనీ లోనూ ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. అటు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధి కారులు తనిఖీలు చేశారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు ముగిశాయి. నిన్న ఉదయం నుంచి ఇప్పటి వరకు ఐటీ సోదాలు కొనసాగాయి. చివరకు ఎంపీకి నోటీసు లు ఇచ్చి ఐటీ అధికారులు వెళ్లిపోయారు. అవసరం ఉన్నప్పుడు విచారణకు సహకరించాలని నోటీసుల్లో పేర్కొన్న ఐటీ అధికారులు.

## కరోనాను మించిన వైరస్ మీరే

(మొదటిపేజీ తరువాయి)

గుప్పించారు. ' మీ దరిద్రపు పాలనే తెలంగాణ ప్రజలను పట్టి పీడించే అతి పెద్ద వైరస్. రాష్ట్ర ఖజానా ఖాళీ చెయ్యడానికే పుట్టిన మహమ్మారి మీ పాలన. ప్రజలను అప్పులపాలు చెయ్యడానికి పట్టుకున్న వైరస్ మీరు. కరోనాతో పోరాడి నిలిచామేమో కానీ.. బీఆర్ఎస్ వైరస్ కంట పడితే ఖేల్ ఖతం దుకాణం బంద్. ఇక రాష్ట్రంలో వైద్యాన్ని ఉద్ధరించినట్లు ఉద్దెర మాటలు చెప్పే దొర గారు.. నిమ్స్ విస్తరణకు కొబ్బరి కాయ కొట్టారు సరే.. గత శంకుస్థాపనల సంగతి ఏంటో జర చెప్పు సారు. అంటూ ప్రశ్నలు గుప్పించారు. 15 వందల కోట్లతో ఉస్మానియా దవాఖానకు కడతామని చెప్పిన ట్విన్ టవర్స్ ఎక్కడ..?. నగరం నలుమూలల నాలుగు పెద్దాసుపత్రులు ఎక్కడ..?. అక్కడ కార్పొరేట్ వైద్యం ఏమాయే.. ఎయిమ్స్‌ను మించిన ట్రీట్మెంట్ కనపడదాయే. కొబ్బరికాయ కొట్టి 14 నెలలైనా పునాదిరాయి పడక పాయె. దొర విలాసాలకు కొత్త సచివాలయం మీద పెట్టిన శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదు. కమీషన్లకు కాళేశ్వరం మీద పెట్టిన దృష్టి వైద్యాభివృద్ధి మీద లేదు. కొబ్బరికాయలు, శంకుస్థాపనలు ఇదే మీరు 10 ఏళ్లలో సాధించిన ఆరోగ్య తెలంగాణ. మీ మహమ్మారి పాలన అంతానికి ఇంజక్షన్ రెడీ అయ్యింది దొర గారు' అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

## ఒడెసాపై ఆగని రష్యా క్రూయిజ్ దాడులు

కీవ్: రణనినాదంతో రంకెలేస్తూ ఉక్రెయిన్‌పై దురాక్రమణకు దూకిన రష్యా సైన్యం ఒడెసా నగరంపై క్రూయిజ్ క్షిపణి దాడులతో దండెత్తింది. డజన్ల కొద్దీ భవనాలను ధ్వంసం చేసింది. వీటిలో పలు క్షిపణులను ఉక్రెయిన్ దళాలు విజయవంతంగా అడ్డుకుని నేలకూల్చాయి. కానీ రష్యా దాడిలో ఒడెసాలో గిడ్డంగి కూలడంతో అందులో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. కొన్ని ఇళ్లు, దుకాణాలు, కేఫ్లు ధ్వంసమయ్యాయి. 13 మందికి గాయాలయ్యాయి. కుప్పకూలిన గిడ్డంగి శిథిలాల కింద ఎవరైనా బతికిఉంటారనే ఆశతో అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. క్రమటోర్క్, కోస్టియాన్టినీవ్కా సిటీలపైనా రష్యా దాడులు చేసింది. క్రమటోర్స్క్ ఇద్దరు పౌరులు చనిపోగా 29 ఇళ్లు కూలిపోయాయని అధ్యక్ష కార్యాలయం తెలిపింది. కోస్టియాన్టినీవ్కాలో ఒకరు చనిపోయారు. 57 ఇళ్లు నేలమట్టమయ్యాయి. దాదాపు 16 నెలలుగా కొనసాగుతున్న యుద్ధంలో రష్యా మళ్లీ వైమానిక దాడులను పెంచిందని ఉక్రెయిన్ సైన్యం అధికార ప్రతినిధి బుధవారం చెప్పారు.

## స్మార్ట్ సిటీ పనులలో నాణ్యత లోపం బండికి ఇప్పుడు కనిపించిందా?

- బండికిచిత్త శుద్ధి ఉంటే పనుల నాణ్యత లోపంపై ఫిర్యాదు చేయాలి
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ జూన్ 15 (మనం న్యూస్): స్మార్ట్ సిటీ పనులలో నాణ్యత లోపం బండి సంజయ్‌కి ఇప్పుడు కనిపించిందా? బండికిచిత్త శుద్ధి ఉంటే పనుల నాణ్యత లోపంపై ఫిర్యాదు చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం టవర్ సర్కిల్ ప్రాంతంలో నగర కాంగ్రెస్ బృందం స్మార్ట్ సిటీ పనులను పరిశీలించి నాణ్యత విషయంలో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో స్మార్ట్ సిటీ పనులు అశాస్త్రీయంగా నాణ్యత లోపంతో నడుస్తున్నాయని గత మూడు సంవత్సరాలుగా నగర కాంగ్రెస్ పలుమార్లు నిలదీసిందని పాలకులు కమీషన్ల కక్కుర్తి తో పెడచెవిన పెట్టారని అన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఫుట్ పాత్ టైల్స్ వేసిన నాలుగు రోజులకే ఊడి పోతున్నాయని స్థానికులు చెబుతున్నారన్నారు. ఎంపి బండి సంజయ్ కుమార్ కు నాలుగున్నర సంవత్సరాల తరువాత కరీంనగర్ గుర్తుకు వచ్చిందని ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే స్మార్ట్ సిటీ పనులపై విచారణకు ఫిర్యాదు చేయాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. పురాతన గంజి హైస్కూల్ పూర్తిగా అవసాన దశలో ఉన్నదని తెలిపారు. ప్రహరీగోడ కూలిపోయి ఉండడం పలువురు మూత్ర విసర్జన కు వాడడం వల్ల కంపు కొడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో దన్న సింగ్, మాచర్ల ప్రసాద్, గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, గడ్డం విలాస్ రెడ్డి, దండి రవీందర్, బత్తినీ చంద్రయ్య గౌడ్, జీడీ రమేష్, మ్యాకల నర్సయ్య,మెతుకు కాంతయ్య, ఎండి చాంద్, షేక్ శహన్ష, షబానా మహమ్మద్,ఉరడి లత, ముల్కల కవిత, ఎజ్రా దేవ్, ముక్క భాస్కర్, నాగుల సతీష్, అన్నె జ్యోతి, ఎగ్గడి శారద,కాంపెల్లి కీర్తి కుమార్, కుంబాల రాజ్ కుమార్, అజ్మత్, నదిమ్, మహమ్మద్ భారీ,బషీర్, హనీఫ్,ముల్కలయోన తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి దినోత్సవంలో ఎంపీపీ



రాయికల్, జూన్ 15 (మనం న్యూస్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా తాట్లవాయి గ్రామంలో ఎంపీపీ శ్రీమతి లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ రాగి సాగరిక శ్రీనివాస్ జాతీయ జెండా ఎగిరేసిన అనంతరం గ్రామంలో మహిళలతో పెద్ద ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో గ్రామంలో ఎలాంటి సదుపాయాలు లేవని,అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో వైకుంఠధామాలు, కంపోస్ట్ షెడ్డులు, ట్రాక్టరు, వాటర్ ట్యాంకులు,క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు ఏర్పాటు చేసి పల్లెలు చేసిన ఘనత కేసీఆర్‌దని కొనియాడారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సహకారంతో రామాలయానికి 8 లక్షల నిధులతో కల్యాణ మండపం నిర్మించుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మానమౌతున్న హనుమాన్ ఆలయానికి 2లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్, ఉపసర్పంచ్ ఆకుల మల్లేశం సూపరిండెంట్ వేణు మాధవ్ స్పెషల్ అఫిసర్ శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ శేఖర్ కార్యదర్శి తిరుమల్ మహిపాల్ రెడ్డి వార్డుమెంబర్లు గుగ్గిళ్ల రెడ్డి చిట్యాల మల్లేశం మగ్గిడి జయ రాజోళ్ళ లహరి గ్రామ పంచాయతీ కో అప్సన్ బియ్యల రాం చందర్ రావ్ మద్దూరి రాజిరెడ్డి మహిళ సంఘ లీడర్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సేవలు అమోఘం: కలెక్టర్ అనుదీప్



భద్రాచలం, జూన్ 15( మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం గ్రామపంచాయతీ పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు.ముందుగా ఎంపీడీవో కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు పారిశుద్ధ్య వాహనాలతో ర్యాలీ నిర్వహించారు .పంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి, గత 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన పారిశుద్ధ్య ,మౌలిక సదుపాయాల్లో సాధించిన ప్రగతిని పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమోఘమని పేర్కొన్నారు. జాతీయ పంచాయతీ అవార్డులు గెలుపొందడంలో పారిశుద్ధ కార్మికులు ముఖ్య భూమిక పోషించారని ఆయన అన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కార్మికులు పనిచేసిన విధానం ప్రజలందరూ ఇప్పటికి గుర్తించుకున్నారని కలెక్టర్ అనుదీప్ కొనియాడారు. ఉత్తమ పాత్ర పోషించిన పారిశుధ్య కార్మికులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పట్టణ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# ఐటి రంగంలో అద్భుత ప్రగతి



సిద్దిపేట, జూన్ 15, (మనం న్యూస్ ప్రతినిధి): సిద్దిపేట అభివృద్ధికి నాడు ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ బలమైన పునాదులు వేస్తే నేడు తాను చేస్తున్నది కొనసాగింపు మాత్రమేనని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఒకనాటి ఎన్నికల నినా దాలు నేడు సాకారమయ్యాయంటే అది కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ద్వారా మాత్రమే సాధ్యమైందన్నారు. ఎన్నో ఏళ్లుగా లోకల్‌లోనే ఉద్యోగాలు చేయాలన్న యువత కోరిక నేడు తీరినందుకు ఎంతో సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో ఐటి హబ్ విస్తరణ ద్వారా మరింత మందికి కొలువులు రానున్నాయన్నారు. గరువారంనాడు సిద్దిపేట పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌తో కలిసి ప్రారంభించారు. చివరగా ఐటి టవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హరీష్‌రావు మాట్లాడుతూ నేడు ప్రపంచ పటంలో ఐటి సెక్టార్ తెలంగాణలో విజయవంతంగా దూసుకుపోతుందంటే దానికి కారణం ముమ్మాటికీ కేటీఆరే అన్నారు. పారిశ్రామిక, ఐటి రంగంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడంలో కేటీఆర్ కృషి ఎనలేనిదన్నారు. ఒకనాడు సిద్దిపేట జిల్లా కావాలని, సిద్దిపేటకు గోదావరి నీళ్లు రావాలని, సిద్దిపేట ప్రజలు రైలెక్కాలనే కోరికలు ఎన్నికల నినాదాలుగా మాత్రమే ఉండేవని, కానీ ఉద్యమ నాయకుడే నేడు ముఖ్య మంత్రిగా ఉన్నందున అన్ని సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. లోకల్ యువతకు స్థానికంగా లక్షల రూపాయల ప్యాకేజీలు వస్తుండడం తనకెంతో సంతోషంగా ఉందని, ఇదంతా ఒక కలలా ఉందన్నారు. ఐటి టవర్ ఏర్పాటు ద్వారా రెండు షిఫ్టుల్లో కలిపి 1500 మందికి కొలువులు వచ్చాయని, రాబోయే రోజుల్లో ఆటోనగర్ నిర్మాణం పూర్తి కావడమే కాకుండా ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చెందితే మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. రైతుల ఆర్థిక పురోగతిని పెంచేందుకు ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ కూడా అందుబాటులోకి రావడంతో పామాయిల్ పంటకు ఎంతో లాభం చేకూరే అవకాశం ఉందన్నారు. సకాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐటి కంపెనీలను సిద్దిపేటకు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో తెలంగాణ ఘనతను అగ్రస్థానంలో నిలుపుతున్నారన్నారు. ఐటి టవర్‌లో ప్రముఖ ఐటి కంపెనీలను తీసుకురావడమే కాకుండా పూర్తి స్థాయిలో అవసరమైన కొలువులను భర్తీ చేసి విజయవంతంగా ఇంటర్వ్యూలను కూడా పూర్తి చేసామన్నారు. మంత్రం వేస్తేనో, మ్యాజిక్ చేస్తేనో ఈ అభివృద్ధి జరగలేదని, ఎంతో పరిశ్రమ, మరింత పట్టుదలతోనే అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. కేటీఆర్ సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాలు స్థానికంగానే కల్పించే ప్రయత్నం చేస్తానన్నారు. కేసీఆర్ నాడు సిద్దిపేటలో వేసిన పునాదికే తాను కొనసాగింపు చేస్తున్నానని, ఒకనాడు తెలంగాణకు అడ్డుపడి తెలంగాణ వస్తే అంతా చీకటే అన్న నోళ్లు నేడు వేనోళ్ల తెలంగాణ శభాష్... అంటూ పొగుడుతున్నారన్నారు. కొన్ని రాష్ట్రాల్లో పవర్ హాలిడేలతో పరిశ్రమలు మూతపడుతుంటే తెలంగాణలో మాత్రం వ్యవసాయ బావులకు ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తున్నామన్నారు. గతంలో జరగని అభివృద్ధి ప్రస్తుతం జరుగుతుందంటే కేవలం పట్టుదల కలిగిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడం ద్వారా మాత్రమే సాధ్యమైందన్నారు. ముచ్చటగా మూడోసారి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రిగా కేసీఆరే ఉండడం ఖాయమన్నారు. నేడు తెలంగాణ ఆచరించే ప్రతి కార్యక్రమం దేశం అనుసరిస్తోందని మంత్రి హరీష్‌రావు అన్నారు.

# తెలంగాణకు దిక్సూచి సిద్దిపేట



సిద్దిపేట, జూన్ 15, (మనం న్యూస్ ప్రతినిధి): దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్‌మోడల్‌గా నిలిస్తే తెలంగాణకు దిక్సూచి మాత్రం ముమ్మాటికీ సిద్దిపేటేనని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. ప్రతి నియోజకవర్గం సిద్దిపేటగా మారినప్పుడే కలలుగన్న బంగారు తెలంగాణ స్వప్నం సాకారమవుతుందన్నారు. ఎంతో మందికి అభిమాన నాయకుడిగా ఉన్న మంత్రి హరీష్‌రావు మాలాంటోళ్లంతా అసూయపడేలా సిద్దిపేటను అభివృద్ధి చేస్తున్నాడన్నారు. కేసీఆర్ కలలుగన్న సమగ్ర సమీకృత సమతుల్య సమ్మిళిత అభివృద్ధి సిద్దిపేటలో కళ్లముందు కనిపిస్తుందన్నారు. గురువారం సిద్దిపేటలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో కలిసి పాల్గొని చివరగా నాగులబండ శివారులో రూ.63 కోట్లతో నిర్మించిన ఐటి టవర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సిద్దిపేటకు ఎంత చేసినా తక్కువేనని, తెలంగాణకు జన్మనిచ్చిన గడ్డ అని, అందుకే కేసీఆర్‌కు సిద్దిపేట అంటే వల్లమాలిన ప్రేమ అన్నారు. ఎప్పుడూ ఏదో కొత్త నిర్మాణం, కొత్త ఆలోచనతో జరిగే అభివృద్ధి మాలాంటోళ్లందరినీ అసూయపడేలా చేస్తుందన్నారు. 1980వ ప్రాంతంలోనే నేటి రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు బీజం పడిందని, నాడు మదిలో మెదిలిన ఆలోచనలు నేడు కార్యరూపం దాల్చాయన్నారు. నాడు సిద్దిపేటలో చేపట్టిన హరితహారం నేడు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించేందుకు ఊతమిచ్చిందన్నారు. దళితుల బతుకుల్లో మార్పు రావాలన్న నాటి దళితచైతన్య జ్యోతి ఆలోచనలో నుండే నేడు కేసీఆర్ నోటి వెంట దళితబంధుగా మారిందన్నారు. మంచినీళ్ల కోసం పడుతున్న తిప్పలను తీర్చేందుకు ఎల్‌ఎండి నుండి నీటిని తీసుకువచ్చి సిద్దిపేట ప్రాంతంలో నీటి కొరత లేకుండా చేసిన నాటి స్ఫూర్తే నేటి మిషన్ భగీరథకు ఆయువుపట్టు అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథతో ఇంటింటా రక్షిత తాగునీరు సరఫరా అవుతుందని, కేంద్రం దీన్ని కాపీకొట్టి హర్ ఘర్ జల్ ప్రారంభించిందన్నారు. వరుసకు హరీష్‌రావు బావ అయినందున అప్పుడప్పుడు ఏడిపిస్తుంటానని, హరీష్‌రావు ఆలోచనలు, కొత్తదనం కోరుకునే మనస్తత్వం సిద్దిపేటను అభివృద్ధికి ఐకాన్‌గా మార్చిందన్నారు. సిద్దిపేటలోని స్వచ్ఛబడి తనను ఎంతగానో ఆకట్టుకుందని, మరోమారు సిద్దిపేట కేంద్రంగా స్వచ్ఛబడి స్ఫూర్తితో ఇప్పటికప్పుడే ప్రతి జిల్లా కేంద్రంలో స్వచ్ఛబడి ని ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. విద్యాక్షేత్రంగా బాసిల్లుతున్న సిద్దిపేట నేడు కొలువుల కోటగా మారిందని, ఐటి టవర్ నిర్మాణం ద్వారా రెండు షిఫ్టుల్లో 1500 మంది విద్యార్థులకు ఉపాధి లభించనుందని, అయితే మరిన్ని ఉద్యోగాలకు టాలెంట్, నైపుణ్యం ఉన్న ఎంతో మంది సిద్దిపేటలో ఉన్నారన్న ఆలోచనతో హరీష్‌రావు కోరిక మేరకు ఐటిహబ్ విస్తరణకు కృషి చేస్తూనే నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టాలెంట్ ఎవడిసొత్తు కాదని, టాలెంట్‌కు కాసింత సృజనాత్మకత తోడు చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. 2014వ సంవత్సరంలో ఐటి సెక్టార్‌లో 2.23 లక్షల మంది ఉద్యోగాలతో 56 వేల కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగాయని, నేడు 9.05 లక్షల మంది ఉద్యోగులతో 2 లక్షల 41 వేల కోట్ల ఎగుమతులు సాగుతున్నాయన్నారు. 142 కోట్లు కలిగిన భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 59 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయగలిగిందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటికే 6.50 లక్షల ఉద్యోగుల నియామకాలు చేపట్టామన్నారు. ప్రతిసారి ఎన్నికల్లో హరీష్‌రావు బంపర్ మెజార్టీ సాధిస్తున్నాడని, గత ఎన్నికల్లో 1.18 లక్షల మెజార్టీ ఇచ్చిన సిద్దిపేట ప్రజలు ఈసారి 1 లక్ష 50 వేల మెజార్టీ దాటించి రికార్డు బద్దలు కొట్టాల్సిందేనన్నారు. ముచ్చటగా రాబోయే మూడో ప్రభుత్వం కూడా బిఆర్ఎస్‌దేనన్నారు. రాబోయే రోజుల్లో ఐటి హబ్ ఒక వైపు విస్తరిస్తూనే మరో వైపు మందపల్లి, వర్గల్‌లలో చేపట్టిన ఇండస్ట్రీల్లో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పరిశ్రమల చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వొడితల సతీష్‌కుమార్, ఎమ్మెల్సీలు వంటేరు యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్, అటవీ సంస్థ అభివృద్ధి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు, సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి, సుడా ఛైర్మన మారెడ్డి రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములపై సర్వే చేపట్టిన సిబ్బంది



కారేపల్లి రూరల్, జూన్ 15 (మనం న్యూస్) : కొన్ని సంవత్సరాలుగా దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించి కౌ లు బకాయిలు చెల్లించని కౌలు రైతులను తొలగిస్తామని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ అన్నారు. సింగరేణి మండలం మాదారం పంచాయతీ పరిధిలో గల ఆలయ భూములకు సంబంధించి గురువారం సర్వే నిర్వహించారు శ్రీ పర్స అనంతరామయ్య ధర్మ సంస్థ ఇల్లెందు, గుంపెల్ల గూడెం, మాదారం, గోవిందు తండా, గ్రామాల్లో దేవస్థాన భూములను సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బెల్ సింగ్ మాట్లాడుతూ మొండి బకాయిలు బకాయిలు ఈ నెల 25 లోపు పూర్తిగా చెల్లించకపోతే ఆ భూముల కు నోటీసులు ఇచ్చి వేలం వేస్తామని అవసరమైతే కేసులు నమోదు చేస్తామన్నారు. దేవాలయ భూములను క్రయవిక్రయాలు కొనసాగించటం చట్టరీత్యా నేరమన్నారు. భూములకు సంబందించి త్వరలో పూర్తి సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగరేణి మండలంలో మాదారం. గోవిందుతండా గుండెళ్లగూడెం గేటు కారేపల్లి మేకలతండా, దుబ్బతండా ఉసిరికాయలపల్లిలలో సుమారు 900 ఎకరాలకు పైగా భూమి ఉందని అన్నారు. మాదారం రెవిన్యూ గ్రామం గోవిందు తండాలో దేవాలయ భూములకు సంబందించి కొన్నేళ్లుగా కౌలు బకాయిలు చెల్లించకుండా జాప్యంచేస్తున్నారన్నారు. సిబ్బంది పలు మార్లు షోకాజు నోటీసులు ఇచ్చినా రైతుల వద్ద నుండి ఎలాంటి స్పందన రావట్లేదన్నారు. అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కౌలు రైతులు సహకరించాలని కోరారు. బకాయిలు చెల్లించని రైతుల భూములను సాగు చేయనివ్వమని తెలిపారు. ఈ సర్వేలో దేవాదాయ శాఖ జోనల్ సర్వేయర్ అనిల్ కుమార్, సంస్థ కార్య నిర్వహణ అధికారి కె.వేణుగోపాలాచార్యులు, సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు, పర్సా సాయికుమార్ మూడు మోహన్, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జల్లేపల్లిలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం



తిరుమలాయపాలెం, జూన్ 15: (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ భాష బోయిన శైలజ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఎగరవేశారు అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలుగప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ భాష బోయిన వీరన్న మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాలలో అనేక సంక్షేమ కార్యక్రమాలు రైతులకు రైతు బీమా రైతు బంధు పెన్షన్లు వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ నిత్యం కోతలు లేని కరెంటు అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేస్తున్న కేసీఆర్ని మరొకసారి దీవించాలని అలాగే జల్లేపల్లి గ్రామంలో ఎన్నడూ జరిగినటువంటి అభివృద్ధి తన హయాంలో జరిగిందని ఆయన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు ఈ సందర్భంగా గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దనలక్ష్మి ఏఎన్ఎం నాగమణి అంగన్వాడి టీచర్లు మనసురమ్మ పద్మ కరెంటు లైన్ మెన్ జగన్, గ్రామ పెద్దలు పోట్ల జగదీష్, దివ్వెల శ్రీనివాస్ కనుమర్లపూడి శ్రీనివాస్, గాదరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



జగిత్యాల, జూన్ 15 (మనంన్యూస్): జగిత్యాల రూరల్ మండల తక్కల పల్లి, అనంతరం గ్రామాలలో పోచమ్మ బోనాలు పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతారం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి మేరకు అనంతారం గ్రామంలో పోచమ్మ భక్తుల సౌకర్యార్థం రూ.2 లక్షలతో నిర్మించిన కల్వర్టును ఆయన స్థానికులతో సహా పరిశీలించారు.

## లక్ష రూపాయల సాయానికి సవాలక్ష ఆంక్షలా..?

- ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన బిఆర్ఎస్
- సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్



గోదావరిఖని, జూన్ 15 (మనం న్యూస్) : లక్ష రూపాయల సాయానికి సవా లక్ష ఆంక్షలా... రాష్ట్రంలో కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే బిసి కులాల వారికి ఎలాంటి ఆంక్షలు లేకుండా లక్ష రూపాయల సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలో ఉన్న కొన్ని కులాల వారికి ఈ పథకాన్ని వర్తింప చేయడం వల్ల మిగతా కుల వృత్తులు చేసుకునే వారికి నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.కొన్ని నెలల్లో వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రకటించిందని ఆయన విమర్శించారు. దళిత బంధు పథకానికి లేని ఆంక్షలు లక్ష సాయం పథకానికి ఎందుకని ఆయన ప్రశ్నించారు. వివిధ ఆంక్షల వల్ల లబ్ది దారులు మీ సేవలు, రెవేన్యూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ధృవీకరణ పత్రాలు తెచ్చుకోవడంలో అనేక అవస్థలు పడుతున్నారన్నారు. నిరుపేదలు తహాసిల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కొంత మంది అధికారులు నిర్లక్ష్య దోరణి వహిస్తూ ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. బిసికి చెందిన వారికే కాకుండా అన్ని కుల వృత్తుల వారికి ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. అదే విధంగా ఈ పథకం గడువు ఒక నెల పొడిగించి, ఎలాంటి ఆంక్షలు లేకుండా, ధృవీకరణ పత్రాలతో సంబంధం లేకుండా లక్ష సాయం లబ్ధిదారులకు అందించాలని దినేష్ డిమాండ్ చేశారు.

## తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరణ



చిగురుమామిడి, జూన్ 15 (మనం న్యూస్): చిగురుమామిడి తహసీల్దారుగా జినుక జయంత్ గురువారం తన కార్యాలయం లో భాధ్యతలు స్వీకరించారు. ఈయన కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ విధులు నిర్వహించారు. ప్రస్తుతం చిగురుమామిడి తహసిల్దార్‌గా విధులను నిర్వహించిన మోబిన్ అహ్మద్ కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో సూపరిండెంట్‌గా బదిలీపై వెల్లారు. ఈయన తన పదవీకాలంలో సమర్థవంతమైన రెవెన్యూ అధికారిగా పేరు తెచ్చుకున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ జినుక జయంత్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూపరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండల రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌ను ఘనంగా సత్కరించారు.

# పంచాయతీల అభివృద్ధికి

# ప్రభుత్వం భారీగా నిధుల కేటాయింపు




- మనసున్న మారాజు కెసిఆర్
- స్టేషన్‌ఘన్‌పూర్ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్ఘన్పూర్, జూన్ 15, మనం న్యూస్ : గ్రామపంచాయతీల అభివద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు భారీగా నిధులు కేటాయించి మనసున్న మహారాజుగా నిలిచాడని స్టేషన్గన్పూర్ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.స్టేషన్గన్పూర్ మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించారు జండా ఆవిష్కరణ చేశారు అనంతరం స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి పట్టణాల అభివద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ముందు వరుసలో ఉన్నదని ఏ రాష్ట్రంలో చేయని విధంగా గ్రామాల అభివద్ధిని చేసిన ఘనత ఆయనకే దక్కినది అన్నారు బంగారు తెలంగాణ పేరుతో ప్రతి గ్రామములో అనేకమైన నిధులను కేటాయించి ప్రతి పల్లెను అబ్బురపరిచే విధంగా ఎంతో అభివద్ధి పరిచారని ఆయన అన్నారు స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీల అభివద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని ప్రతి గ్రామంలో స్మశాన వాటిక ట్రాక్టర్ కొనుగోలు ట్రాలీ ఆటోలు మరియు డంపింగ్ యార్డ్‌లో ప్రతి గ్రామంలో సిబ్బందితో ప్రతిరోజు చెప్తాను తొలగించే కార్యక్రమాన్ని అదే విధంగా గ్రామంలో ఆశ అంగన్వాడి మరియు రైతు కోఆర్డినేటర్లు ఇతర ముఖ్య అనుచరులతో గ్రామాల అభివద్ధికి ఎప్పటికప్పుడు కషి చేస్తున్నట్లు వారు తెలిపారు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అన్ని శాఖలతో సమావేశాలు నిర్వహించి మరింత అభివద్ధి పరిచేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని స్టేషన్గన్పూర్ను అభివద్ధి చేసిన ఘనత మా అన్నదమ్ముల ఇద్దరికే దక్కినదని ఎవరూ చేయలేదని ఆయన అన్నారు.




రానున్న రోజులలో ప్రజల ఆశీర్వాదం ఉంటే మరింత అభివద్ధి చేసేందుకు నా వంతు కషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్య క్రమంలో స్టేషన్గన్పూర్ ఏసీపీ రఘు చందర్ ఆర్డిఓ కష్ణవేణి ఈవో సత్య నారాయణ ఉపసర్పంచ్ ఐలయ్య ఎంపీటీసీ దయాకర్ గన్ను నరసిం హులు రాజు. స్థానిక ఎస్ఐ రాఘవేందర్ వార్డు సభ్యులు వేణు నరేం దర్ లక్ష్మి పొన్న బిక్షపతి కష్ణారెడ్డి లతోపాటు వివిధ శాఖల అధికా రులు వార్డు సభ్యులు ఆశా అంగన్వాడి. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువలతో మెమెం టోలు అందించి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## పేదల పెన్నిధి సీఎం కేసీఆర్

- బిఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్



జనగామ, జూన్ 15, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేదల పెన్నిధిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్ కుమార్ కొనియాడారు. జనగామ నియోజకవర్గం జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన నెమిలి బాలనర్సయ్య అనారోగ్యానికి గురయ్యారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి 30, వేల రూపాయల మంజూరుకు కషి చేశారు. ఇట్టి మంజూరైన చెక్కును బాధితునికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితడు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ను మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్‌కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ సానబోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ రెడ్డబోయిన బాలస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడమ ఐలయ్య, గ్రామ ఉప అధ్యక్షులు కుర్ర శంకర్, బత్తిని అశోక్, రంగు శంకర్, చింతల వేణు ఉదయ్, గుండె రాజు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు



లింగాల ఘనపురం, జూన్ 15, మనం న్యూస్ : తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలను అలంకరణ చేసి. ఆవరణంలో రంగు రంగుల ముగ్గులు వేశారు. అదే విధాగా గ్రామాలలోని మహిళలు ఇంటిని శుభ్రం చేసుని ఇంటిముందు రంగులతో కూడిన ముగ్గులు వేశారు. అనంతరం డప్పు చెప్పులతో నర్సరీ, డంపింగ్ యాడ్స్, వైకుంత ధామం, పల్లె పకతి వనంను సందర్శించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో ఆయా గ్రామాల సర్పంజ్ అధ్యక్షతన జాతీయ జెండాను ఎగరవేసి సమావేశం ఏర్పాటు చేసుకొని. పంచాయితీ సిబ్బందిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపిటిసిలు, స్పెషల్ ఆఫీసర్‌లు పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్ పిఏసిఎస్ చైర్మెన్‌లు, అంగన్వాడి కార్యకర్తలు. ఆశవర్కర్లు. మహిళా సంఘాలు. గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే పల్లెల్లో పండగ వాతావరణం

- కాళేశ్వరం సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి




కాళేశ్వరం, జూన్ 15, మనం న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కలిసున్నప్పటి తెలంగాణ పల్లెల్లో కనీస అవసరాలు కూడా ఉండేవి కాదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి కెసిఆర్ ముఖ్యమంత్రి కాగానే అనేక నూతన కార్యక్రమాలతో నేడు పల్లెల్లో పండుగ వాతావరణం నిత్యం కనిపిస్తుందని సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది వసంతాలు అవుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన పల్లె ప్రగతి పండుగ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున కోలాటం ఆటలతో గ్రామంలో సందడి చేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కే. రామ్ రెడ్డి, గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు అండగా కెసిఆర్ ప్రభుత్వం

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల



మల్లాపూర్ ,జూన్ 15 (మనం న్యూస్) : మండలంలో సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మం లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 60లక్షలవిలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఇంటి ఆడబిడ్డలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బి ఆర్ ఎస్ ప్రజా ప్రతి నిధులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాదాస్పద భూమిపై సీపీ క్రైమ్ బ్రాంచ్ టీమ్ విచారణ



బచ్చన్నపేట, జూన్ 15, మనం న్యూస్ : మండలంలోని గోపాల్ నగర్ గ్రామం లోని 174 సర్వే నంబర్ లో ఇటీవల జరుగుతున్న వివాదాస్పద భూమిలో అక్రమంగా గుడిసెలు వేసిన క్రమంలో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ సీపీ ఆదేశాల మేరకు గురువారం సీపీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా సీపీ క్రైమ్ బ్రాంచ్ డీసీపీ మురళీధర్, ప్రొఫెషనల్ ఐపీఎస్ ఆఫీసర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల , ఎస్‌బి స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ సతీష్ బాబు, జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సిఐ నాగబాబు కలసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ గోపాల్ నగర్ సర్వే నంబర్ 174 లో దాదాపు 600 మంది మేరకు అక్రమంగా గుడిసెలను అక్రమంగా వేయించిన బాధ్యులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రెండో విడత గుడిసెలు వేసిన 6 గురిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తదుపరి పలువురు వరంగల్ కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ఆదేశించారన్నారు. దీంతో క్రైమ్ బ్రాంచ్ బందం క్షేత్రస్థాయిలో గల బాధిత రైతులు గిరబోయిన అంజయ్య,పస్తం జగన్నాథం మరియు ఆరోపణల ఫిర్యాదుదారులతో జరిపిన విచారణ లో ఇరువురిని పిలిపించి వారు వాంగ్మూలాలు సేకరించినట్లు తెలిపారు. ఇట్టి విషయంలో క్రైమ్ బ్రాంచ్ పోలీస్ అధికారి మురళీధర్ ఏసిపి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా భూమిని సేద్యం చేస్తూ అనుభవిస్తున్న రైతుల భూమిలోను కొందరు అక్రమంగా చొరబడి ప్రభుత్వ భూమని , ప్రభుత్వ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా గుడిసెలు వేయడం జరిగిందని అన్నారు. విషయంపై క్షేత్రస్థాయిలో విచారణ జరుపగా గత కొన్నేళ్ళుగా భూమిని అనుభవిస్తున్న బాధిత రైతుల నుండి కాస్తులో ఉన్న పహానీలను, కోర్టు ఆర్డర్ కాపీలను సేకరించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై ఇరువురిని విచారణ జరిపిన అనంతరం గత కొన్నేళ్లుగా కాస్తులో ఉంటూ అనుభవిస్తున్న రైతులను ఎవరైనా ఇబ్బందులు పెట్టకూడదని, కోర్టుపరమైన లీగల్ రైడ్స్ తో వచ్చినప్పుడు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, అప్పటివరకు ఎవ్వరూ పొజిషన్లో ఉన్న బాధిత రైతులను ఇబ్బందులు పెట్టకూడదని హెచ్చరించారు. కాదుకూడదని ఎవరైనా పొజిషన్లో ఉన్న వారిని ఇబ్బందులకు గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు తప్ప వని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగబాబు, ఎస్సై నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది, గోపాల్ నగర్ బాధిత రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి సంబరాలు విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి



హుజూర్‌నగర్, జూన్ 15, మనం న్యూస్ః తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పట్టణ ప్రగతి సంబరాలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాల యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించి 9సంవత్సరాలు పూర్తిచేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించనున్న పట్టణప్రగతి సంబరాల్లో మున్సిపల్ కౌన్సిలర్, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి పాతబస్టాండ్ దగ్గర ఉన్న అమరవీరుల స్తుపం వద్ద నివాళులు, ర్యాలీ, మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ తదనం తరం స్థానిక స్వర్ణవేధిక ఫంక్షన్‌హాల్‌లో హుజూర్‌నగర్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి ప్రగతి కార్యక్రమాల వివరణ జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, కార్మిక, మహిళ, విద్యార్థి, నాయకులు, కార్యకర్తలు హజరకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్ పాషా, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలి

- జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి సమ్మయ్య

మల్హర్, జూన్ 15, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికి నివాస స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి ప్రతి జర్నలిస్టుకు రూ. ఐదు లక్షలు కేటాయించాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు కొయ్యూరు ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో జర్నలిస్టులు చేసిన కషి, కరోనా కష్ట కాలంలో తమ విలువైన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్య తిరుగుతూ వారిని చైతన్యవంతం చేసిన జర్నలిస్టుల కషి, త్యాగం మరవరానిదని అన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయడం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం హర్షణీయమని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో వెనుకబడిన మండలాలైన మల్హర్, మహదేవపూర్, మహా ముత్తారం, కాటారం, పలిమెల మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు చూపించి ఇంటి నిర్మాణానికి ప్రతి జర్నలిస్టుకు ఐదు లక్షల రూపాయల సహాయాన్ని అందించి పేద జర్నలిస్టులను ఆదుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను విజయగిరి సమ్మయ్య కోరారు.



## సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ జాన్‌మియా మృతి



గరిడేపల్లి, జూన్ 15,మనంన్యూస్ః మండల పరిధిలోని కట్టవారి గూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ జాన్‌మియా(90) గురువారం ఎండతీవ్రత తాలలేక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పఠాన్ పెద్దజాన్‌మియా మృతదేహం పార్టీ కండువకప్పి నివాళులర్పించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.... సీపీఎం పార్టీకి పఠాన్ జాన్‌మియా గరిడేపల్లి మండలానికి పెద్దసైనికుడిలా ఉండేవాడు అని, పార్టీ బలోపేతానికి,ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. పఠాన్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లాకమిటీ సభ్యులు నాగారపు పాండు, నాయకులు ఎస్కే. యాకూబ్, పోషనబోయిన హుస్సేన్, సర్పంచ్ మీసాల అపర్ణ, గూడెపు లక్ష్మయ్య, మట్టయ్య, టైలర్ వెంకన్న, యోన, జక్కుల వెంకటేశ్వర్లు, రఫీ, సాయి పాల్గొన్నారు.

## పల్లె ప్రగతితో దేశానికే ఆదర్శంగా తెలంగాణ పల్లెలు

- జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి

సిరిసిల్ల టౌన్, జూన్ 15( మనం న్యూస్) పల్లెప్రగతి కార్యక్రమంతో దేశానికే ఆదర్శంగా, దిక్సూచిగా తెలంగాణ పల్లెలు వెలుగొందు తున్నాయని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి అన్నా రు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా జడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకావి ష్కరణ చేశారు. అనంతరం చేసిన న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. కొత్త పంచాయితీ రాజ్ చట్టం తెచ్చి గ్రామ పంచాయితీ విధులు, నిధులు, బాధ్యతలు పారిశుధ్య నిర్వహణ, పచ్చద నం, ఆహ్లాదకర వాతావరణం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభు త్వం పెద్ద పీట వేసిందన్నారు. పల్లె ప్రగ తి కార్యక్రమం వల్ల గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం వంటి పనుల వల్ల గ్రామాల రూపురేఖలే మారాయ న్నారు. సర్పంచులు, అధికారులు సమష్టిగా కృషి చేయడం వల్లనే మంచి ఫలితా లు వస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో 20 ఉత్తమ గ్రామపంచాయతీలను ప్రకటిస్తే అందులో 19 పంచాయతీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం గర్వకారణమ న్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా



ప్రజా పరిషత్‌కు జాతీయ స్థాయిలో ఉత్తమ జడ్పీగా అవార్డుకు ఎంపికైందన్నారు. 255 గ్రామపంచాయతీలు, 13 మండలాలు ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా స్వచ్ఛ సర్వేక్షన్ లో వరుసగా మూడుసార్లు ఫోర్ స్టార్ రేటింత్ తో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, జడ్పీటిసి లు, కొమి రిషెట్టి విజయ లక్ష్మణ్, గుగులోత్ కళావతి సురేష్ నాయక్, గుండం నర్సయ్య, జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు

గరిడేపల్లి, జూన్ 15,మనం న్యూస్ః తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామపంచాయితీల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లి గ్రామ సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి అధ్యక్షతన గ్రామంలో డప్పుల మేళాలతో ర్యాలీగా పల్లెప్రకృతివనం, డంపింగ్ యార్డు, నర్సరీ, మహప్రస్థానం సందర్శించి తెలం గాణ తల్లి, మహత్మగాంధీ,అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయితీల అభివృద్దికి చేస్తున్న ప్రగతి పనుల, అభివృద్ధి నిధులు, తదితర అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కడియం




స్వప్న, ఉపసర్పంచ్ సైదాబీ, కార్యదర్శి రేణుక, వార్డుసభ్యులు నారాయణ, రామిరెడ్డి, జానమ్మ, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, ఫిల్డ్ అసిస్టెంట్ సరిత, ఏఎన్ఎం కవిత, ఆశవర్కర్లు, గ్రామస్తులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న ఆరేపల్లి మోహన్



శంకరపట్నం, జూన్ 15(మనం న్యూస్) శంకరపట్నం మండలం లోని ధర్మా రంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ట , కొత్తగట్టు గ్రామంలో జరిగే శ్రీ పెద్దమ్మ జాతరకు ఉత్సవాలలో మాన కొండూర్ మాజీ శాసన సభ్యులు ఆరేపల్లి మోహన్ పాల్గొని దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు, ఈ సందర్భంగా ఆయనను ధర్మారం కమిటీ సభ్యులు కొత్త కట్టు పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు.



## ఘనంగా పల్లెప్రగతి దినోత్సవం

కోడంగల్ జూన్ 15 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజు పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం నాందార్ పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించి, పాఠశాల విద్యార్థులతో ఊరేగింపు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్మికులకు బట్టలు, బూట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏపిఓ మల్లికార్జున్ మాట్లాడుతూ, తొమ్మిదేళ్ళ పాలనలో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గ్రామాల అభివృద్ధిలో, పరిశుభ్రత లో పంచాయతీ కార్మికుల సేవలు చాలా గొప్ప వని కొనియాడారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ వెంకట్ రెడ్డి,బిఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాసని వెంకటయ్య, పంచాయతీ సిబ్బంది నర్సింహులు, రాజు, వెంకటయ్య, లతోపాటు వార్డుమెంబర్లు,విఆర్ ఏ లు,అంగన్వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పల్లెల రూపురేఖలు మార్చిన పల్లె ప్రగతి

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూన్ 15 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్నడు ఎరుగని రీతిలో తెలంగాణ పల్లెల బాగుకోసం చారిత్రాత్మకమైన పల్లె ప్రగతిని ప్రారంభించి, ఒక ప్రణాళిక బద్ధంగా గ్రామానికి కావలసిన అన్ని సౌకర్యాలతో ఆహ్లాదకరమైన ఉత్తమ గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు.గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికుల సేవలను అభినందిస్తూ... తులాభారం నిర్వహించారు.గ్రామపంచాయతీ కార్మికులకు సైకిళ్ళు పంపిణీ చేశారు.అనంతరం ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారు వికలాంగుల పెన్షన్ మరో వెయ్యి రూపాయలు పెంచిన సందర్భంగా కెసిఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలుగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



కోడంగల్ జూన్ 15 మనం న్యూస్ :తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజు నిర్వహించిన పల్లెప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా దుద్యాల మండలం లోని ఆలేడ్ గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమి చేశారు.గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కేసీఆర్ నేతృత్వంలో పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రతి గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణాలు, అండర్ డ్రైనేజీలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్ మధుసూదన్ యాదవ్, గ్రామ సర్పంచ్, వార్డుమెంబర్లు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ పల్లెలు దేశానికే పట్టుకొమ్మలుగా ఎదిగాయి

- నూతన గ్రామ పంచాయతీ భవనముకు శంకుస్థాపన చేసిన తాండూర్ ఎమ్మెల్యే, పైలట్ రోహిత్ రెడ్డి





పెద్దేముల్ జూన్ 15 (మనం న్యూస్):తెలంగాణ పల్లెలు దేశానికే పట్టుకొమ్మలుగా ఎదిగాయిఅనీ తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు గురువారం పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్. తట్టేపల్లి.జైరాం నాయక్ తండా. ఓమ్లా నాయక్ తండ లో నూతన గ్రామ పంచాయితీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసిఆర్ గారిదే మరియు తెలంగాణ ప్రభుత్వానిదే అని చెప్పారు, దేశంలో ఎక్క డ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కేవలం తెలంగాణలో మాత్రమే జరుగుతున్నది, అదేవిధంగా దేశంలో అత్యంత వికసించిన పల్లెలో ఉన్న రాష్ట్రంగా దేశంలో ఉన్న అవార్డులు అన్నిటినీ పొందుతున్నది తెలంగాణ రాష్ట్రంలోని పల్లెటూళ్లది అనీ అన్నారు, అదే విధంగా ప్రతి ఊరుకు హరితహారం, నర్సరీ, డంపింగ్ యార్డు, ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్లు, వైకుంఠధామాలు, క్రీడా స్థలాలు, పల్లె దవాఖా నాలు, మిషన్ భగీరథ నీళ్లు, 24 గంటల విద్యుత్ తో వెలుగుల వాకిల్లుగా తెలంగాణ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలుగా ఎదిగిన స్వయం సమృద్ధి ఉత్సాహం ఇది తెలియజేసారు.

**గ్రామాల అభివృద్ధియే దేశాభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుందని భావించి..**

పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఊరూరా చేపట్టి గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛతే లక్ష్యంగా దశలవారీగా పల్లె ప్రగతి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతూ తెలంగాణ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నది కేవలం సీఎం కేసిఆర్ మరియు తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనురాధ -రమేష్. సర్పంచ్ లు సుమలత. రాథోడ్ చాప్లీ బాయి.రాములమ్మ.జనార్దన్ రెడ్డి, భరత్. ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటాచారి. తటేపల్లి పిఎసిఎస్. అంజి. ఎంపీటీసీ ధన్ సింగ్. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్. వెంకట్. రాజ్ కుమార్ ఎంపీడీవో లక్ష్మప్ప.గ్రామ కార్యదర్శి కృష్ణ.ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నీట్ ఫలితాల్లో' అపోలో' మెడికల్ అకాడమీ ప్రభంజనం



ఎల్బీనగర్ జూన్ 15 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలలో దిల్సుఖ్నగర్లోని అపోలో మెడికల్ అకాడమీ ప్రభంజనం సృష్టించి అత్యుత్తమ ర్యాంకులు సాధించమని అపోలో మెడికల్ అకాడమీ డైరెక్టర్ పోసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అకాడమీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ అకాడమీ నుండి 280 మంది నీట్ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 250 మందిలో 12 మంది ఎయిమ్స్ ఎంపికయ్యారని, 181 మంది విద్యార్థులు ఉచిత మెడికల్ సీట్లు సాధించినట్లు తెలిపారు. పి ప్రణతి 720 మార్కులకు గాను 685 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యా విధానంలో మార్పులకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధించడం వల్లనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలిగామన్నారు. తమ అకాడమీ నుండి పరీక్షకు హాజరైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అల్వాల మధుసూదన్, అధ్యాపకులు శ్రీధర్, గోవర్ధన్ రెడ్డి, కెవిఆర్, రాజు, మూర్తి ,వంశీకృష్ణ, రోహిత్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గి గ్రామంలో ఘనంగా తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం

- పరిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి



బషీరాబాద్ జూన్ 15 మనం న్యూస్ : బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామంలో గురువారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి మరియు పరిశుద్ధ కార్మికులకు వార్డ్ మెంబర్స్ అంగన్వాడి టీచర్ ఏఎన్ఎం కు సర్పంచ్ నవనీత రెడ్డి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు మరియు పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటపు నవనీత సుదర్శన్ రెడ్డి ఎంపిటిసి పుర్మ సునీత నర్సింలు విలేజ్ సెక్రెటరీ ప్రకాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు జూన్ రెండు నుంచి 22 వరకు అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవ సంద ర్భంగా గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి డంపింగ్ యార్డ్ వైకుం ఠధామం అనేక కార్యక్రమాల ద్వారా గ్రామాలలో పరిశుభ్రత ట్రాక్టర్ల ద్వారా పరిశుభ్రత చేయడం జరుగుతుంది గ్రామాల అభివృద్ధికి తెలం గాణ ప్రభుత్వం ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు తెలంగాణ ప్రభు త్వం రాక ముందు పల్లెలు ఏ విధంగా ఉండేది మరియు తెలంగాణ వచ్చిన తర్వాత పల్లెలు శస్యశ్యామలంగా ప్రతి గ్రామ పంచాయతీకి మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పిస్తుందని ప్రతిరోజు ట్రాక్టర్ల ద్వారా పరిశుభ్రతో గ్రామాలు ఎంతో అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి నారా యణరెడ్డి నాగిరెడ్డి వార్డ్ మెంబర్స్ మల్లప్ప సౌకరి నాగేశ్వరావు దేవేం ద్రప్ప రాములు బసప్ప వసంతప్ప నర్సింలు జగదీశ్వర్ అంజిలప్ప డైరె క్టర్ గోపాల్ బాలకృష్ణ అంజిలప్ప వీరేశం ఏఎన్ఎం రాజ్యలక్ష్మి జగ్గయ్య అంగన్వాడీ టీచర్స్ ఆశవర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సర్టిఫికెట్లు అందజేసిన గ్రామ సర్పంచ్



పెద్దేముల్ జూన్ 15(మనం న్యూస్): పారిశుధ్య కార్మికులకు సర్టిఫికెట్లు అందజేసిన గ్రామ సర్పంచ్ పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రామ సర్పంచ్ రాములు ఆధ్వర్యంలో గురువారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రకృతి పరిధిలో ఉన్న పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసి శాలువా తో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దశాబ్ది ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు అందులో భాగంగా తెలంగాణ పంచాయతీ రాజ్ ఉత్సవాల్లో భాగంగా ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ రాక మునుపు గ్రామాలలో పారిశుధ్య లోపంతో ఉండేవి మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామ పంచాయతీకి వైకుంఠ ధామ, పల్లె ప్రకృతి వనం, తడి చెత్త, పొడి చెత్త, డంపింగ్ యార్డు. క్రీడా ప్రాం గణాలు వాటితో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని అన్నారు గతంలో ప్రజలు మంచినీటి కొరకు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు ఇప్పుడు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు ఈ పాల్గొన్నవారు. గ్రామ కార్యదర్శి సంగీత. గోపాల్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ మాదారం జానకమ్మ. వార్డు మెంబర్.గుడిసె చంద్రకళ. యుపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్.అంగవాడి టీచర్. లలిత. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ బస్సులకు ఫిట్నెస్ పరీక్ష తప్పనిసరి



- హుజురాబాద్ ఎంవీఐ సిరాజ్ ఉర్ రెహమాన్

హుజురాబాద్ రూరల్, జూన్ 15 (మనం న్యూస్) : స్కూల్ బస్సులన్నింటికీ ఫిట్నెస్ పరీక్ష తప్పనిసరిగా చేయించాలని హుజురాబాద్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి సిరాజ్ ఉర్ రెహమాన్ అన్నారు. గురువారం పలు విద్యాసంస్థల బస్సులను పరిశీలించి బస్సుల కండీషన్తో పాటు బస్సు పత్రాలు, డ్రైవర్ సామర్థ్యం అన్ని సరిగ్గా చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఫిట్నెస్ కు వచ్చిన పలు విద్యాసంస్థల బస్సులను స్వయంగా నడిపి వాటి కండిషన్ ను పరిశీలించారు. నిబంధనల ప్రకారం లేని వాహనాలను తిప్పి పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గడువు ముగిసిన అన్ని విద్యాసంస్థల బస్సులకు విధిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో బస్సులను తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించబోమని స్పష్టం చేశారు. మోటారు వాహన చట్టం ప్రకారం రిజిస్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్, పన్ను చెల్లింపు రసీదు, పొల్యూషన్ అండ్ కంట్రోల్ సర్టిఫికెట్తో పాటు డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవర్ ఫోటోను తప్పనిసరిగా బస్సులో ఏర్పాటు చేయాలని, అద్దాలకు గ్రిడ్ అమర్చాలని, చిన్నారులు ఎక్కేందుకు మెట్లు కిందవరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి బస్సుకు ఎడమ వైపు, వెనుక స్కూల్ పేరు, చిరునామా, ఫోన్ నెంబర్లు ఉండాలన్నారు. డ్రైవర్ వద్ద ఫిర్యాదు పుస్తకం ఉండేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సర్వర్ పాషా, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గణనీయంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జూన్ 15 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,వికారాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడ లో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో 30 లక్షల నిధులతో వేసిన నూతన సీసీ రోడ్లను ప్రారంభించారు.మోమిన్ పేట్ మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి 35 లక్షల నిధులతో నూతనంగా వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు సన్మానం



కోటపల్లి జూన్ 15 (మనం న్యూస్): పంచాయతీ పరిశుభ్రంగా ఉందంటే నేడు పంచాయతీ కార్మికుల పనితనమేనని స్థానిక సర్పంచ్ నక్కల విజయలక్ష్మి అన్నారు. గురువారం కోటపల్లి పంచాయతీ భవనం వద్ద దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆమె జెండాను ఆవిష్కరించి పంచాయతీ కార్మికులను ఆమె సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రం పచ్చగా పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ హరితహారంతో మొక్కలు నాటడం, పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణ తెచ్చేందుకు ప్రకృతి వనాలు, చెత్తను తరలించేందుకు ట్రాక్టర్లను ఏర్పాటుచేసి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు ఏర్పాటు చేయడం వంటి పనులను చేపట్టి నేడు ప్రతి పంచాయతీ పరిశుభ్రతకు కృషి చేశారని గుర్తు చేశారు. పంచాయతీ పరిశుభ్రతతో పంచాయతీ కార్మికుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రియాజ్, మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు బందయ్య,రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతయ్యకు ఆర్థిక సాయం చేసిన వడ్ల నందు

- ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు



వికారాబాద్ జూన్ 15 మనం న్యూస్:ధారూర్ మండలం కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన తొంట అనంతయ్య, హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ నాయకులు వడ్ల నందు ఆసుపత్రి కి గురువారం చేరుకొని అనంతయ్య కుమారుడు టి.లక్ష్మయ్యకు 5000/-రూపాయ ల ఆర్థిక సహాయం అందజేశారు. తొంటఅనంతయ్య త్వరితగతిన కోలుకోవాలని ఆయనఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కొండాపూర్ కలాన్ సర్పంచ్ తొంట పరమేష్ తదితరులు ఉన్నారు.

# 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి శూన్యం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

గుండాల, జూన్ 15(మనం న్యూస్) : 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో శూన్యంగా మారిందని 9 ఏళ్ల కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సంద ర్భం గా పల్లె ప్రగతిలో భాగంగా గురువారం రోజున మండల కేంద్రం లోని వాసవి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎంతోమంది ముఖ్యమంత్రులను చూసానని ప్రజల కోసం తపించే కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రిని చూడలేదని తెలిపారు నాటి ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు పోయేవారని నేడు కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ కె ఇతర రాష్ట్రాల ప్రజలు వలసలు వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో బోర్లు పడక బావులలో నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని నేడు కేసీఆర్ పరిపాలనలో ప్రాజెక్టుల నుండి కాలువల ద్వారా



సాగునీరు వచ్చి చెరువులో నింపడంతో బోర్లలో బావులలో నీరు పుష్కలంగా ఏర్పడి పంట సాగుకు రైతులకు ఇబ్బంది లేకుండా ఉన్నదని తెలిపారు రైతులకు 24 గంటల కరెంటు రైతు బంధు కల్పిస్తూ రైతు కళ్ళలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు త్రాగునీరు కోసం మహిళలు బోర్లు బావుల వద్దకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడే వారిని నేడు కృష్ణ జలాల ద్వారా శుద్ధమైన త్రాగునీరును ప్రతి ఇంటికి అందిస్తున్న ఘనత కేసిఆర్ అని కొనియాడారు ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ ఇతర రాష్ట్రాల ప్రజల మన్ననలను పొందుతున్నారని పట్టణాలను పల్లెలను పచ్చదనంతో అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు మహిళా సంక్షేమం కోసం కెసిఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు అనంతరం సుద్దాల పారుపల్లి పల్లెపాడు గ్రామాల మధ్య ఉన్న బిక్కేరు వాగుపై 14 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి చెక్ డ్యామ్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జెడ్పిటిసి గోల్కొండ లక్ష్మీ రాములు ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి సర్పంచ్ చందం వరలక్ష్మి ప్రకాష్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయులు కోవూరి రామ సైదయ్య, మంగమ్మ దంపతులు



కోదాడ,జూన్ 14 (మనం న్యూస్):మంచితనానికి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం గా ఉండే కోవూరి రామ సైదయ్య, మంగమ్మ దంపతులు ఆదర్శప్రాయులని టిపిసిసి ఉపాధ్యక్షురాలు ,కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోవూరి వెంకట్ రావు నివాసంలో రామ నరసయ్య మూడవ వర్ధంతి సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్యతో కలిసి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ సైదయ్య, మంగమ్మ దంపతుల పేరుతో సేవా కార్యక్రమాలు చేపట్టి వారి పేరును పదికాలాలపాటు ప్రజల్లో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కోవూరి వెంకట్రావు,లక్ష్మణ్ రావు, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యలగందుల నరసయ్య,తోట శ్రీను, యడవల్లి బాల్ రెడ్డి, వాల్యా నాయక్ సన్నీరు మురళి, సన్నీరు వెంకయ్య,చాప గోవిందరావు, పొనుగోటి సైదులు,ఆవుల గోపి, చింతలపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఈటి మహమ్మద్ యూసఫ్‌కు ఘన నివాళులు



భూదాన్ పోచంపల్లి,జూన్15(మనం న్యూస్): భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 1982 నుంచి 1995 వరకు పిఈటిగా పనిచేసిన మహమ్మద్ యూసుఫ్ అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది, ఆయన మరణము కబడి క్రీడాకారులకు తీరని లోటు అని ప్రతి ఒక్క యువజన సంఘాలకు మరియు నేతాజీ యువజన సభ్యులకు కబడ్డీ క్రీడాకారులుగా తయారు చేసి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక గుర్తింపు తెచ్చినవంటి ఘనత ఆయన సాధించారని తన శిష్య బృందం కొనియాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు వంగూరి కృష్ణ, పోతగల దానయ్య, బొడిగ లింగం గౌడ్, శెట్టి శ్రీనివాస్, డబ్బుకార్ నాగేష్, శెట్టి నాగరాజు, కీర్తి సంజీవ, గునిగంటి వెంకటేష్ గౌడ్, ముప్పిడి శ్రీనివాస్, సబ్బుగాని శంకర్ యాదవ్, తండ రమేష్ గౌడ్, అంకం మురళి, వంగూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలు

చిట్యాల, జూన్ 15(మనం న్యూస్): నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గురువారం భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. చిట్యాల మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో పల్లపు బుద్ధుడు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ అర్చకులు పూలదండతో శాలువాతో సన్మానించి కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించి శాలువాతో పూలమాలతో సన్మానించి కేక్ కటింగ్ చేసినారు. చిట్యాల కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద బిజెపి చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ మరియు చిట్యాల మండల రూరల్ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో పల్లపు బుద్ధుడు ని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు తన పుట్టినరోజు సందర్భంగా చిట్యాల ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ



మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, పీకే వెంకన్న, పాకాల దినేష్ ఇమ్మడి విజయ్, రావుల వెంకన్న, లింగస్వామి, ఆగు సైదులు, నరేష్, సందీప్, ఆరిఫ్, ఎల్లయ్య, రమేష్, నాగరాజు, శివ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు అవార్డుల పంట



భూదాన్ పోచంపల్లి, జూన్ 15 (మనం న్యూస్): ఈనెల 14న బి టు బి ఇన్ఫో మీడియా ఆధ్వర్యంలో ఏడవ అఖిల భారతకు ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సమ్మేళనం దేశార్థిక వ్యవస్థ రాజధాని ముంబైలో నిర్వహించడం జరిగింది, ఇట్టి సమ్మేళనంలో 2023 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కో-ఆపరేటివ్ బ్యాంకులకు అవార్డులు ప్రధానం చేయడం జరిగింది ఈ అవార్డు ప్రధాన స్థానంలో భూదాన్ పోచంపల్లికి చెందిన పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రెండు అవార్డులను గెలుచుకోవడం జరిగింది, ఉత్తమ సీఈవోగా సీత శ్రీనివాస్ కు మరియు ఉత్తమ ఎన్పిఏ మేనేజ్మెంట్ కు గాను రెండు అవార్డులను బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, సీఈఓ సీత శ్రీనివాస్ అందుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, బోగ విజయకుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ ,కొండమడుగు ఎల్ల స్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణం తీసుకుని తిరిగి చెల్లించడం లేదు

తుంగతుర్తి జూన్ 15 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రయోజనాల దృష్ట్యా సంఘ బంధాలను ఏర్పాటు చేసి, అందుకు తగినట్లుగా ప్రత్యేక నిధులను మంజూరు చేస్తు అభివృద్ధి చెందుతున్న తరుణంలో మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సూమారు 72 సంఘాలు, సంఘబంధంలో పని చేస్తున్నాయి. 2015-16 సంవత్సరానికిగాను ఒక్కో సంఘబంధానికి రూ. 1, 20,000 లను రుణాలు విడుదల అయ్యాయి. అయితే ప్రతి సంఘంలో ఉన్న బ్యాంకు ద్వారా సంఘ బంధం రుణాలను తీసుకున్నారు. ఇందులో కొన్ని సంఘాల మహిళా సభ్యులు తీసుకున్న రుణం తిరిగి చెల్లించక పోవడంతో మిగిలిన సంఘాల సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి సిసి ఇద్దయ్య పర్యవేక్షణలో నడుస్తున్న ఈ సంఘాలకు విబికేగా దుబ్బాక విజయలక్ష్మి చలామణి అవుతువస్తుంది. 2021-22 లో మార్కెట్ ధాన్యం కొనుగోలు మొత్తం కమీషన్ రూ. 4 లక్షల సిసి శ్రీనిధిలో వేయించి తిరిగి వాటిని రుణాలుగా మంజూరు చేయించారు. సూమారు 11 సంఘాలు గత కొంత కాలంగా తీసుకున్న రుణాలను బ్యాంకుకు చెల్లించక పోవడంతో రూ. 4లక్షలు సంఘ సభ్యులపై ఉన్నాయి. కొన్ని సంఘాలు డబ్బులను శ్రీనిధిలో వేయకుండా సిసి ఇద్దయ్య మార్పింగ్ చేయడంతో సూమారు రూ. 1.50వేలు అతని వ్యక్తిగతంగా వాడుకున్నాడంటు స్థానిక విబికే ఆరోపిస్తున్నారు. ఈ నెల 20న విబికే రూ. 4లక్షలు చెల్లించాలని సిసికి హుకూం జారి చేయడంతో అసలు అవినీతి బట్టబయలు అయ్యింది. జరిగిన ఘటనపై గతంలో పలుమార్లు డిఆర్‌డిఏ పిడి కిరణ్‌కూమార్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆమె పేర్కొన్నారు. అంతే కాకుండా జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధిత అధికారులు తీసు కున్న రుణాలను రీకవరి చేసి తనకు న్యాయం చేయాలని వెంపటి గ్రామ విబికే దుబ్బాక విజయ లక్ష్మి కోరుతున్నారు.



## టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



నాగార్జునసాగర్, జూన్ 15 (మనం న్యూస్) : నాగార్జునసాగర్ లో ఉత్తమ అవార్డులు పొందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జున రావు డిప్యూటీ ఇంజనీర్ పరమేష్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్య టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్కిల్ ఆఫీస్ సిబ్బంది మరియు డివిజన్ సిబ్బంది పాల్గొని దిగ్విజయం చేశారు

## ఘనంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు



భూదాన్ పోచంపల్లి, జూన్ 15(మనం న్యూస్): కేంద్ర పర్యటక శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు పోచంపల్లి మండల కేంద్రంలోని ఆలేటి అనాధాశ్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు సహకారంతో అనాధ మానసిక రోగులతో కేక చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కేసారం కృష్ణారెడ్డి, దోర్నాల బాలరత్నం, కాలగంటి శివకుమార్, బావండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో నిబద్ధతతో పని చేయాలి

సూర్యాపేట జూన్ 15 మనం ప్రతినిధి : ఎఫ్ఎల్‌సి కి నియమించిన ఈసిఐఎల్ ఇంజనీర్లు, సిబ్బంది విధులలో నిబద్ధతతో పనిచేయాలని రాష్ట్ర జాయింట్ ఎలాక్ట్రోరల్ ఆఫీసర్, ఈవిఎం నోడల్ అధికారి రాఘవేంద్ర అన్నారు. గురువారం కలెక్టరేట్ లో ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వాహణ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎన్నిక సిబ్బంది ఎక్కడకూడా ఇబ్బందులు తెలత్తకుండా ఎఫ్ఎల్‌సి నిర్వహించే ఇంజనీర్లు పని చేయాలని, ఓటింగ్ యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ఈనెల 12 నుండి 25 వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల లోబడి 14 రోజులలో నర్ధేశించి సమయానికి ఎఫ్ఎల్‌సి చేపట్టి స్ట్రాంగ్ రూమ్ ఓటింగ్ యంత్రాలను పంపాలని ఆదేశించారు. ఈసిఐఎల్ నూండి బ్యాలెట్ యూనిట్లు 2019, కంట్రోల్ యూనిట్లు 1649, వివిప్యాడ్స్, 1783 జిల్లాకు వచ్చాయని అలాగే ఈ నెల 12 నుండి 25 వరకు బ్యాలెట్ యూనిట్లు 508, కంట్రోల్ యూనిట్లు 400, వివిఫ్యాడ్స్ 400, ఎఫ్ఎల్‌సి చేశామని, పరిశీల నలో భాగంగా బ్యాలెట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 3, వివి ఫ్యాట్స్ 1లను డిఫాల్ట్‌గా గుర్తించాలని అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ తెలిపారు.



అనంతరం ఎఫ్ఎల్‌సి నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి టివిలో నిఘా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజేంద్ర కూమార్, కిషోర్‌కూమార్, డిఎస్పీ నాగభూషణం, తహసిల్దార్ వెంకన్న, ఎన్నికల పర్యవేక్షకులు పద్మారావు, ఎఓ శ్రీదేవి పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం



త్రిపురారం, జూన్ 15(మనం న్యూస్) : ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తల్లారి రాంబాబు కార్యవర్గం ఎన్నిక ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా,, విశారదన్ మహారాజ్ నల్గొండ జిల్లా కమిటీ కార్యవర్గాన్ని ఆ పార్టీ కార్య కర్తల సమావేశంలో నియమించినట్లుగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాంబాబు మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. డిఎస్‌పి ప్రధాన కార్యదర్శులుగాలు, శ్రీను, వెంకన్న, ఎల్లయ్య మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు, జగన్, శంకర్, గిరి ,కార్యదర్శులు, రవి, వినోద్, మధు , కార్యవర్గ సభ్యులు, దినేష్ లను నియమించినట్లుగా తెలిపారు. ధర్మస మాజ్ పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డాక్టర్ విశారదన్ మహారాజ్ కృతజ్ఞతలు తెలియజేస్తూన్నను అని తెలుపడం జరిగింది.ధర్మ సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులకు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## జవానుల సేవలు వర్తమానానికి స్ఫూర్తిదాయకం

సూర్యాపేట టౌన్ జూన్ 15 మనం న్యూస్: ఆర్మీ జవానులు దేశా నికి చేస్తున్న సేవలు, దివంగత కల్నన్ సంతోష్‌బాబు త్యాగం చిరస్మరణీ యంగా నిలిచిపోతు ందని వర్తమా నానికి వారి సేవలు స్ఫూర్తి దాయక మని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం కల్నాన్ సంతోష్‌బాబు మూడవ వర్ధం తి సందర్భంగా పాతబస్టాండ్ చౌరస్తాలో ఆయన సతిమణి సంతోషితో కలిసి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉప్పల ఆనంద్, తోట శ్యామ్ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, తదితరు లు పాల్గొన్నారు.



### మజ్జిగ పంపిణి

కల్నన్ సంతోష్‌బాబు మూడవ వర్ధంతి సందర్భంగా గురువారం పాతబస్టాండ్ చౌరస్తా నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దేశ రక్షణలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరమరణం పొందిన ఆర్మీ జవానులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, సంతోష్‌బాబు తల్లిదండ్రులు బిక్కుమళ్ల వెంకటేశ్వర్లు, మంజుల, సతిమణి సంతోషి, సుమన్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్, జూన్ 15 మనం న్యూస్ : మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మేక వెంకన్న జన్మదిన వేడుకలు పట్టణం లోని సుధా బ్యాంక్ నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం శాలువా, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొల్లెద్దు వినయ్, పిట్టల బాగ్యమ్మ, రాంబాయమ్మ, బిసి సంఘం నాయకులు మట్ట రాజు యాదవ్, మైనార్టీనాయకులు షకీల్, ఎంఆర్



పిఎస్ నాయకులు మేదరి ప్రసాద్, రాంబా బు, ఉపేందర్, వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ

తిరుమలగిరి జూన్ 15 మనం న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిఎంహెచ్‌ఓ కోటా చలం ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, అదేవిధంగా ఆసుపత్రులలో సహజ కాన్పుల సంఖ్యను పెంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించా లని ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య



అధికారి మాలోతు బిచ్చు నాయక్, డా. పద్మావతి, శిరిషా, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధికి కీలకం

- గ్రామాల స్వరూపాన్ని మార్చేసిన పల్లె ప్రగతి కార్యక్రమం
- ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్న నర్సరీ
- ప్రజా భాగస్వామ్యంతో పల్లెలో మరింత అభివృద్ధి సాధ్యం
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ





పెద్దపల్లి, జూన్ 15 (మనంప్రతినిధి): పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల స్వరూపమే పూర్తిగా మారిపోయిందని, మన గ్రామల అభివృద్దే దేశాభివృద్దికి కీలకమని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు. పల్లె ప్రగతి దినోత్సవంలో భాగంగా ముత్తారం గ్రామపంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులు, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. గ్రామపంచాయతీ భవన ఆవరణలో గ్రామ సర్పంచు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా జిల్లాలోని 266 గ్రామ పంచాయతీలలో పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలో వివిధ వర్గాల వారికి వ్యక్తిగతంగా లబ్ది చేకూరుస్తూ, జీవన ప్రమాణాలు మెరుగుపరుచే విధంగా కల్యాణలక్ష్మీ, షాది ముబార్, రైతుబంధు, రైతు భీమా, ఆసరా పించన్లు, కేసీఆర్ కిట్ ఆరోగ్యలక్ష్మీ, కోతలు లేని కరెంటు, రెసిడెన్సియల్ పాఠశాలలు వంటి అనేక పథకాలను అమలు చేసిందని, ప్రతి ఇంటి నుంచి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన వారు ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగతంగా లబ్ది జరిగే పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించిందని, పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల స్వరూపం మారిపోయిందని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలో ట్రాక్టర్, స్మశాన వాటిక, డంపింగ్‌యార్డ్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసుకున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ప్రతి రోజు చెత్త సేకరణ చేయడంతో పారిశుద్యం మెరుగుపడిందని, గతంలో పోలిస్తే పారిశుద్ద్యం గ్రామాలలో గణనీయంగా పెరిగిందన్నారు. దేశంలో మరో రాష్ట్రంలో గ్రామాలలో ఇలాంటి వసతులు లేవని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం ప్రజలకోసం అందిస్తున్న వివిధ కార్యక్రమాలు చేరువ చేసేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి పంచాయతీ కార్యదర్శిని నియమించామని, గ్రామీన ప్రాంతాలలో అవసరమైన చోట నూతనంగా సిమెంట్ రోడ్లను మంజూరు చేసి నిర్మించామని తెలిపారు. నీటి సరఫరా కోసం మిషన్ భగీరథ ద్వారా దాదాపు పరిష్కరించామని, ప్రభుత్వం 500 జనాభాకు ఒక మల్టీపర్పస్ వర్కర్‌ను నియమించి ప్రతి మాసం 9వేల 500 వేతనాలు అందిస్తున్నామని, ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు, పాఠశాలను శుభ్రం చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ద్యం మెరుగుపడేందుకు నిరంతరం కృషి చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల పాత్రను సఫాయి అన్నానీకు సలాం అన్నసఫాయి అమ్మ నీకు సలాం అమ్మ అని గుర్తించి సత్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల విస్త ృత భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలలో ప్రకటించిన జాతీయ అవార్డులలో మన రాష్ట్రానికి 30శాతం పైగా అవార్డులు వచ్చాయని కలెక్టర్ గుర్తు చేశారు. గ్రామం లోని స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలకు రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని సర్పంచుకువిజ్ఞప్తి చేయగా కలెక్టర్ స్పందిస్తూ వాటికి అయ్యే ఖర్చు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

### ప్రగతి బాటలో ముత్తారం గ్రామ పంచాయతీ

ప్రగతి బాటలో ముత్తారం గ్రామ పంచాయతీ పయనిస్తుందని, గ్రామ పంచాయతీలో 10లక్షల 71వేలతో ట్రాక్టర్,ట్రాలీ, ట్యాంకర్లను కొనుగోలు చేసి తడి,పోడి చెత్త వేరువేరు చేయడం ద్వారా 20వేల 500 ఆదాయం సమకూర్చడం జరిగింది. గ్రామాలలో 3లక్షల20వేలతో డంపింగ్ యార్డు, 11లక్షల 51వేలతో స్మశానవాటిక, 2లక్షల 22వేలతో నర్సరీ, 8లక్షల 86వేలతో పల్లె ప్రకృతి వనం, 4లక్షల 85వేలతో సిమెంట్ రోడ్డు నిర్మించడం జరిగింది. గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ కింద ఇంటింటికి పరిశుభ్రమైన మంచినీరు సరఫరా చేస్తున్నాము, 85వేలతో 97వీదిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పల్లె ప్రగతి కార్యక్రమం క్రింద ముత్తారం గ్రామానికి ప్రభుత్వం నుంచి కోటి 19లక్షల71వేల నిధుల అందగా, వాటిని గ్రామభివృద్ధికి వినియోగించడం జరిగింది. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఎంపిపీ స్రవంతి, గ్రామ సర్పంచు ఎద్దు కుమారస్వామి, జిల్లా సహకార అధికారి మైఖేల్‌బోస్, ఎంపిడీవో రాజు, మండల పంచాయతీ అధికారి సుదర్శన్, ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.





## కొండపాకలో ఘనంగా తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు

వీణవంక జూన్ 15 (మనంన్యూస్): మండలంలోని కొండపాక గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తుల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు. బతుకమ్మలతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన గ్రామ అభివృద్ధి గూర్చి సభలో చర్చించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రామగుండం రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు తమ గ్రామంలో అనేక సమస్యలు ఉండేవని, ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నాక గతతొమ్మిది సంవత్స రాల కాలం నుండి కెసీఆర్ ప్రభుత్వంలో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. అనంతరం ఎంతో సేవ చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నల్ల మమత తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ అరుంధతి గిరిబాబు, కార్యదర్శి శ్రీకాంత్, కారోబారు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది,అంగన్‌వాడి ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములపేటలో దశాబ్ధి ఉత్సవాలు



వీణవంక, జూన్ 15 (మనంన్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్య బాపురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు బతుకమ్మ పేర్చి నెత్తిన ఎత్తుకొని నృత్యాలు చేసి సంబురాలు జరుపుకున్నారు. తదుపరి గ్రామంలోని పురవీధుల గుండా గ్రామస్తులంతా ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో 2014 సంవత్సరంకు ముందు గ్రామపంచాయతీకి వచ్చిన ఆధాయం, కెసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వచ్చిన ఆధాయాన్ని వార్డు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి, ఎంపిటీసీ సంగ స్వరూప, పంచాయతీ కార్యదర్శి దాసరి వీరప్రతాప్, కారోబారు, వార్డు సభ్యు లు,అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు స్వర్ణరాణి ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం కార్యవర్గంలో సభ్యుల నియామకం బైలాకు విరుద్ధం

కరీంనగర్, జూన్ 15 (మనం న్యూస్) : రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి జిల్లా కార్యవర్గం మెజారిటీ సభ్యులు ఆమోదం లేకుండా, జనరల్ బాడీలో తీర్మానం చేయకుండా కార్యవర్గంలోకి సంఘం బైలాకు విరుద్ధంగా ఏకపక్షంగా నియామకం చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చెల్లవని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కూర మహి పాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, ధనియాకుల శ్రీనివాసరెడ్డి, ముదుగంటి బాలకష్ణారెడ్డిలు ఒక గురువారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులు ఎన్నికలలో ఓట్లు వేసి పాలకవర్గాన్ని ఎన్నుకున్న సభ్యులను మోసం చేయడమేనన్నారు. ఈ నియామక ఉత్తర్వులను తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని తెలిపారు.పోటీ చేసినప్పుడు మద్దతు ఇచ్చినంత మాత్రాన సుమారు పదివేల సభ్యత్వం గల రెడ్డి సంక్షేమ సంఘం లో సంఘ నియామవళిని తుంగలో తొక్కి ఎన్నికైన కార్యవర్గంలోని మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా తన ఇష్టానుసారం అధ్యక్షులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఉత్తర్వులు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, సంఘ అభివృద్ధిని పక్కనపెట్టి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం పట్ల సభ్యులు గమనిస్తున్నా రన్నారు. పాలకవర్గానికి సంస్థను నడపడం చేతకాక పోతే వెంటనే రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు.

## పల్లె ప్రగతి దినోత్సవంలో పాల్గొన్న జడ్పీ సీఈఓ



తిమ్మాపూర్, జూన్ 15 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామంలో గురువారం పల్లె ప్రగతి దినోత్సవకార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె ప్రగతి అభివృద్ధి, అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని కొమురయ్య, వైస్ ఎంపిపి వీరారెడ్డి, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీవో, కార్యదర్శి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన గౌడసంఘం నాయకులు



వీణవంక, జూన్ 15(మనం న్యూస్): సర్వాయిపాపన్న గౌడ సంక్షేమసం ఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తమ డిమాండ్ల సాధన కొరకై గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొమ్మాటి రాజ మల్లుగౌడ్ మాట్లాడుతూ 560 జీవోప్రకారం ప్రతి గ్రామానికి తాటి, ఈతచెట్ల పెంపకానికి ఐదు ఎకరాలప్ర భుత్వ భూమిని కేటాయించాలని, కల్లు గీతవృత్తిని ఎక్సైజ్ శాఖ నుండి తీసివేసి సహకార శాఖలో చేర్చాలని అలాగే శాశ్వతలైసెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. వృత్తి రక్షణ ఆధునీకరణ కుటీర పరిశ్రమల అభివృద్ధికి వనాల పెంపు వంటి కార్యక్రమాలతో సమగ్రమైన చట్టం రూపొందించాలని, ఈత, ఖర్జూర ,కొబ్బరి చెట్ల నుండి నీరాలనుఉత్పత్తి చేసి ప్రతి జిల్లాలో నిల్వ చేసే కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే గౌడ కార్పో రేషన్‌కు రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం ఐదువందల కోట్ల నిధులు కేటాయించాలని, గౌడ కార్పోరేషన్ ద్వారా గీతకార్మికులకు రుణ సదుపాయం కల్పించాలని, సర్వాయిపాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని, జనాభాను బట్టి గౌడలకు అన్నీ స్థాయిల లో రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని ,వైన్ షాపు ల టెండర్‌లలో యాభై శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ,గీత కార్మికులకు హెల్త్ కార్డులు, మెడికల్ బోర్డుతో సంబంధం లేకుండా మండల కేంద్రంలో ని సివిల్ అసిస్టెంట్ సర్జన్‌తో సర్టిఫికెట్‌ను ఇప్పించాలని, గీతకార్మికులకు ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం ప్రతి గ్రామంలో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంగోని సదానందంగౌడ్, రాజారాంగౌడ్, బత్తిని నరేష్‌గౌ డ్, పూదరి అనిల్, నల్లగోని కొండల్ ,ఆకుల పాపన్న ,మొగిలి, పూదరి వీరేశం, శ్రీను, బొంగోని ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం తెలంగాణ

- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, జూన్ 15 (మనంన్యూస్): దేశంలోనే కేవలం తొమ్మిది సం వత్సరాల కాలంలోనే అత్యంత వేగంగా తెలంగాణ రాష్ట్రం అన్నీ రంగాలలో ఎంతో అభివృద్ధి చెందిందని ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు.గు రువారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ధి వేడుకల్లో భాగంగా నిర్వహించిన పల్లెప్రగతి దినోత్సవ వేడుకల్లో కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమప థకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కెసీఆర్‌కే దక్కుంతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న అభివృద్ధి ఏర్పడిన తరువాత జరిగిన అభివృద్ధి స్పష్టంగా కనబడుతుందని అన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, త్రాగునీరుతదితర రంగాలకు లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చించి బిఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ఇక్కడ అమలువుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. తదుపరి గ్రామ పంచాయతీ ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, గ్రామ సర్పంచ్ నర్సయ్య,ఉపసర్పంచ్ విజేందర్‌రెడ్డి, ఎంపీ టీసీ, ఎంపిడీఓ, వార్డు సభ్యులు, పంచాయతి కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతికి భారీ స్పందన

- ఉద్యోగులకు ఘనసన్మానం



వీణవంక, జూన్ 15 (మనం న్యూస్) : మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గురువారం గ్రామంలోని ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు, గ్రామస్థులు గ్రామపం చాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ అలరించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి తమ గ్రామంలో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేసుకో వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకంలో తమ గ్రామంలోని లబ్ధిదారులకు వందకు పైగా యూనిట్లు మంజూరు అయ్యాయని దీంతో లబ్ధిదారులు ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామ స్తులకు అమలవు తున్నాయని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఉద్యోగులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ తాడిచెర్ల కొంరయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు గాజుల దావీద్, నసీరుద్దీన్, లవయ్య, కాంతాల రజిత, మల్లయ్య, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కాంతాల రాజిరెడ్డి, ఆగారెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీధర్, కారోబారు మిడిదొడ్డి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఈటల

వీణవంక, జూన్ 15 (మనం న్యూస్): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు గజ్జల ప్రశాంత్ గత బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు ఈటల రాజేందర్ గురువారం ప్రశాంత్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రశాంత్ మృతి పట్ల తన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డితో పాటు పలువురు బిజేపి నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవననిర్మాణానికి భూమిపూజ



వీణవంక, జూన్ 15 (మనం న్యూస్): మండలంలోని దేశాయి పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు గురువారం గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముసి పట్ల రేణుక తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ఉపసర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి అజయ్, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి



తిమ్మాపూర్, జూన్ 15( మనం న్యూస్): బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్య లుగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ గ్రామానికి చెందిన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డిని నియ మించినట్లు బిజెపి రాష్ట్ర కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి ఎన్నిక పట్ల బీజేపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్య క్షులు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్, జిల్లా అధ్య క్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా పార్టీ ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నానని,రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తా



మహబూబాబాద్, జూన్ 15 (మనం ప్రతినిధి) : పాకాల రిజర్వాయర్ నీటిని రామప్ప చెరువు నింపి తద్వారా ఈ ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలు నిర్మించి సాగునీటితో సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ తెలిపారు. గురువారం కొత్తగూడ మండలంలోని ముంద్రాయి గూడెంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవంను జిల్లా కలెక్టర్ శశాంక ఏటూరు నాగారం ఐటీడీఏ పిఒ అంకిత్ ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తూ ప్రక్కనే ఉన్న స్థలంలో శాశ్వత గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామసభలో గత ప్రభుత్వం చేపట్టిన గ్రామ అభివృద్ధికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం 9 ఏళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు 2014 సంవత్సరం కు ముందు 11 మందికి పెన్షన్లు ఉండగా ప్రస్తుతం 51 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గతంలో గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు లేవని ట్రాలీలు లేవని ట్యాంకర్లు లేవని తెలియజేశారు. నర్సరీ లేదని డంపింగ్ యార్డ్ లేదని వైకుంఠధామం అభివృద్ధి లేదని పల్లెల్లో ప్రకృతి వనాలు లేవని తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. మరుగుదొడ్లను నిర్మించి పారిశుధ్యం మెరుగు పరచామన్నారు. గ్రామపంచాయతీ వర్కర్లకు వెయ్యి రూపాయలు మాత్రమే ఇచ్చే వారిని ఇప్పుడు తొమ్మిది వేలకు పైగా వేతనంగా పొందుతున్నారన్నారు. విద్యుత్ స్తంభాలు వేయడం జరిగిందని మూడవ లైను కూడా ఇవ్వడం జరిగిందని ప్రత్యేక అధికారి వివరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు మంత్రి కి విన్నవిస్తూ పురాతన ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని ఇండ్లు మంజూరు చేయాలని అదేవిధంగా వర్షాకాలంలో ఇండ్లలోనికి నీరు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పల్లె ప్రగతి దినోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని గొప్ప ఉద్దేశంతో గురుకులాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలను జిల్లాలో అన్ని చెరువులను నింపుతూ రైతాంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతము కూడా సస్యశ్యామలం చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రణాళిక రూపొందిస్తామని మూడు టీఎంసీల సామర్థ్యం గల పాకాల రిజర్వాయర్ నీటిని 200 రోజులు రామప్ప చెరువు కు తరలించి ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ద్వారా రెండు పంటలకు నీరు అందించేలా కృషి చేస్తామన్నారు. పంటల సేద్యంలో రైతుల పెట్టుబడికై అప్పులు పాలు కాకుండా ఎకరానికి పది వేలు రైతుబంధు అందిస్తున్నామన్నారు. రైతుల వద్ద ధాన్యాన్ని కొని మద్దతు ధర చెల్లించడం జరిగిందని ఇతర రాష్ట్రాలలో ఆ పరిస్థితి లేదన్నారు ధాన్యం కొనడం లేదని రైతుబంధు ఇవ్వడంలేదని పెన్షన్లు లేవని తెలియజేశారు. 12 కోట్లతో నాలుగు గ్రామపంచాయతీలకు బీటీ రోడ్లు ఇవ్వడం జరిగిందన్నారు అదేవిధం గా 9 కోట్లతో 60 సిసి రోడ్లు మంజూరు చేశామన్నారు మూడు కోట్ల 50 లక్షలతో మెటల్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చామని, 2.30 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. ఫారెస్ట్ అధికా రులతో మాట్లాడతామని నెల రోజులలో మొదలుపెట్టేలా మంజూరీలు ఇస్తా మన్నారు. ఈ నెల 24వ తేదీ నుండి 30 తేదీ లోపు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అందులో భాగంగా జిల్లాలో ఒకరోజు నిర్వహించే కార్యక్రమంలో అర్హులైన రైతులకు 70వేల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పల్లె ప్రగతి దినోత్సవం లో మొదటి గ్రామం గా మొంద్రాయి గూడెం సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని , అదేవిధంగా ముగ్గురు ఐఏఎస్ అధికారులు పాల్గొని ఈ సభకు వన్నె తెచ్చారన్నారు. తన శాఖ నిధుల నుండి 10 లక్షలు అభివృద్ధికి గాను కేటాయిస్తున్నట్లు చెప్పారు.ఈ ప్రాంత యువతలో విద్యతో పాటు నైపుణ్యత పెంచే శిక్షణ కార్యక్రమాలను చేపట్టి ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలను చేపట్టాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంకితకు మంత్రి సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఈ ప్రాంత వాసులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ శశాంక మాటాడుతూ... ఒకప్పుడు త్రాగునీటి కోసం ఈ ప్రాంతం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని తెలంగాణ రాకతో ఇబ్బందులు తొలిగాయన్నారు.వైద్యంలో కూడా ఆధునిక సౌకర్యాలు పెరగడంతో పాటుగా గ్రామాలకు చేరువగా వైద్య కేంద్రాలు వచ్చాయంటే తొమ్మిది సంవత్సరాలలోనే తెలంగాణ ప్రగతి సాధించిన అభివృద్ధి గణనీయంగా ఉందన్నారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించామని త్వరలో గ్రామాలకు విస్తరింప చేస్తామన్నారు. ఈ గ్రామంలోని 500 జనాభాలో 240 మంది రైతులకు రైతుబంధు వస్తున్నదని అదేవిధంగా కేసీఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు వర్తిస్తున్నాయన్నార. ప్రతి గ్రామ పంచాయతీకి 10.50 లక్షల నిధులు విడుదల చేశామన్నారు. అనంతరం మంత్రి సఫాయి అన్న... సలాం అన్న అంటూ కొత్తగా గ్రామ పంచాయతీగా ఏర్పడిన మొంద్రాయి గూడెం సఫాయి కార్మికుల ను సన్మానించి శాలువా కప్పి ప్రశంసా పత్రాలను అందజేశా రు.అంతకుముందు మంత్రికి గిరిజనులు తమ సాంప్రదాయ నృత్యంతో స్వాగతం పలికారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుష్పలత ఎంపిపి విజయ సర్పంచ్ భారతి జిల్లా పంచాయతీ అధికారి నర్మద మండల ప్రత్యేక అధికారి సురేష్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి సురేష్ ఎంపీడీవో భారతి తాసిల్దార్ నరేష్ శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- తొర్రూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



తొర్రూరు, జూన్ 15 (మనం న్యూస్) : ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్పి శరత్‌చంద్ర పవార్, తొర్రూర్ డి.ఎస్.పి రఘు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని తొర్రూర్ పోలీస్ శాఖ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమంది సరైన సమయానికి రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి వారికి శిబిరాలు ఎంతో చేయూత ఇస్తాయన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం పెద్ద ఎత్తున స్పందన రావడం సంతోషంగా ఉందని అన్నారు. రక్తదాన శిబిరం సందర్భంగా 50 మంది దాతలు రక్తదానం చేసినట్టు వివరించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు సిఐ సత్యనారాయణ ఎస్ఐలు సతీష్ , జగదీష్ , రాజు, మంగీలాల్, క్రాంతి కిరణ్ పోలీస్ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ



పెద్దవంగర, జూన్ 15, (మనం న్యూస్) : దశాబ్ది ఉత్సవాలను నిర్వహణలో భాగంగా గురువారం మండలం లోని చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పల్లె ప్రగతి దినోత్స వ కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పల్లెలన్నీ ప్రగతి పథంలో ఉరుకులు పెడుతున్నాయని ప్రతి వాడ సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ, ప్రతి గ్రామానికి నూతన జిపి బిల్డింగ్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ. దామం, డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేసుకోవడం వలన ఎంతో పురోభివృద్ధి జరిగిందని, అది ఒక్క కేసీఆర్ వల్లనే సాధ్యమైందని కొనియాడారు, గ్రామానికి సేవలు అంది స్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాపోలు అన్నపూర్ణ, సుదర్శన్, వసంత, కొమురెల్లి, పంచాయతీ కార్యదర్శి రాజు, సిసి సుధాకర్, యుపిఎస్ విద్యా కమిటీ చైర్మన్ నారాయణ, కోట శ్రీనివాస్, కోతి రాజు, ఉపాధ్యాయులు నరేష్, ఏఎన్ఎం మేరీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు



గార్ల, జూన్ 15(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ ఆధ్వర్యంలో పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్పంచ్ బన్సిలాల్ ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామసభలో నాడు- నేడు గార్ల గ్రామపంచాయతీలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా అవార్డు పొందిన అజ్మీర బన్సీలాల్‌ను గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు ప్రజలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరరావు, ఈఓ కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, వార్డు సభ్యులు పల్లెపంగు నాగరాజు, అనిల్ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ ఓబీసీ సెల్ నూతన పట్టణ అధ్యక్షుడు రవి



మిర్యాలగూడ టౌన్, జూన్ 15 (మనం న్యూస్): మిర్యాలగూడ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని పార్టీ పట్టణ ఓబీసీ సెల్ నూతన అధ్యక్షుడు జానపాటి రవి తెలిపారు. గురువారం స్థానిక పార్టీ ఆఫీస్ లో టీసీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడిచిన రెండున్నర దశాబ్దాలుగా పార్టీలో పనిచేస్తున్న తన సేవలను గుర్తిస్తూ ఓబీసీ సెల్ అధ్యక్షునిగా బాధ్యతలను అప్పగిం చిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్కు, కోఆర్డీనేటర్ మెరుగు శ్రీనివాస్, దేశబోయిన రవికి కృతజ్ఞతలు చెప్పారు. బీసీలందరికి ఒకే తాటిపై తీసుకొచ్చి వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు పగిడిమర్రి రామలింగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడ బోయిన అర్జున్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ తలకొప్పుల సైదులు తదితరులున్నారు.

## గడువు దాటిన విత్తనాలు దుకాణాల్లో ఉంటే కఠిన చర్యలు : ఏవో



గార్ల, జూన్ 15(మనం న్యూస్): గడువు దాటిన విత్తనాలు దుకాణాల్లో ఉన్న వాటిని విక్రయించిన అట్టి దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని గార్ల మండల వ్యవసాయ అధికారి రామారావు హెచ్చరించారు. గురువారం నాడు మండల పరిధిలోని పలు విత్తన దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఏవో రామారావు మాట్లాడుతూ గార్ల మండలం విత్తన షాపు డీలర్లు వ్యవసాయ శాఖ నిబంధనలకు లోబడి షాపులు నడపాలని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు తప్పకుండా రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని ,గడువు దాటిన విత్తనాలు షాపులలో ఉంచరాదని స్టాక్ రిజిస్టర్ స్టాక్ బుక్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆయన కోరారు. రైతులకు బ్రాండెడ్ కానీ గుర్తింపు పొందిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు కానీ కల్తీ విత్తనాలు గాని విక్రయించాలని ప్రయత్నిస్తే అట్టి షాపుల లైసెన్సులను రద్దు చేయడానికి ఉన్నత అధికారులకు సిఫారసు చేస్తామని ఏవో హెచ్చరించారు.రైతులకు వరి విత్తనాలను అమ్మేటప్పుడు వాటి యొక్క కాల పరిమితిని వివరించి రైతులకు ఇవ్వాలని సూచించారు.ఇన్వాయిస్ సోర్స్ సర్టిఫికెట్ కలిగిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని కోరారు.

## ఝాన్సీ రెడ్డికి స్వాగతం పలికేందుకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



పెద్దవంగర, జూన్ 15, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం ముద్దుబిడ్డ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అమెరికా నుండి తొర్రూర్ కు విచ్చేయుచున్న శుభ సందర్భంగా స్వాగతం పలకడానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముద్దసా ని సురేష్ మాట్లాడుతూ మండలంలోని చర్లపాలెం వాస్తవ్యులు డాక్టర్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మొట్టమొదటిసారిగా పాలకుర్తి గడ్డపై అడుగు పెడుతున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం పలకడం కోసం కాంగ్రెస్ శ్రేణులు అత్యధికంగా తరలి వెళ్లడం జరుగుతుందని, రానున్న రోజులలో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే విధంగా, కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రంగు మురళి, మండల యూత్ అధ్యక్షులు హరికృష్ణ, నాయకులు ముత్యాల పూర్ణచందర్, తోటకూర శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య గౌడ్, పట్టణ యువత అధ్యక్షులు అనపురం వినోద్, యూత్ ఉపాధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, కొండ్రాతి శ్రీనాథ్, సీనియర్ నాయకులు ఎండి ముక్తార్ పాషా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానమే ప్రాణదానం



పెద్దవంగర, జూన్ 15, (మనం న్యూస్) : రక్తదానమే మహాప్రాణదానమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు, గురువారం రోజున తొర్రూర్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రక్తదానం చేయగా వారికి తొర్రూర్ సిఐ సత్యనారాయణ, పెద్దవంగర ఎస్సై పిల్లల రాజు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందుకున్నారు, రక్త దానం చేసిన వారిలో మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి వెంకన్న గౌడ్, వడ్డెకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, యూత్ నాయకులు శివరాత్రి సంపత్ కుమార్, దంతాలపల్లి ప్రశాంత్,నవీన్, కందుకూరి చింటూ, గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

## మహాప్రస్థానానికి అవార్డు పట్ల హర్షం



సూర్యాపేట టౌన్ జూన్ 15 మనం న్యూస్: నేడు మంత్రి కేటిఆర్ చేతులమీదుగా మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ నిర్మాణాలకు గాను దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణప్రగతి సంబురాలలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అవార్డును సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజులరెడ్డిలు అందు కోనున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. దీంతో పాటు సూర్యాపేట శానిటేషన్ పబ్లిక్ హెల్త్ లో పని చేస్తున్న ఉద్యోగినికి రాష్ట్ర స్థాయిలో సత్కారం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, క్రమం తప్పకుండా విధులకు హాజరుకావడంతో ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగిందని, రూ. 5వేల నగదుతోపాటు నూతన వస్త్రాలతో సత్కరించనున్నట్లు మున్సిపల్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కేటీఆర్ సభని విజయవంతం చేయాలి

- ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి



వరంగల్ టౌన్ 15, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈనెల 17 వ తేదీన బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు ఐటీ మున్సిపల్ శాఖ మాత్యులు కేటీ రామారావు పర్యటన సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నివాసంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బస్వరాజు సారయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రసంగించి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శామంతుల శ్రీనివాస్, బాసాని శ్రీనివాస్, తత్తెర లక్ష్మణ్, కొరివి పరమేష్, కష్ణారెడ్డి, వెల్డి ప్రభాకర్, బండ్ల సురేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మల్లూర్‌లో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు

- గ్రామ పంచాయతీల సిబ్బందికి సన్మానం, ప్రశంసా పత్రాలు అందజేత



మల్లూర్, జూన్ 15, మనం న్యూస్ : పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలను గురువారం నాడు మండలాల్లోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భవించి 9 వసంతాలు పూర్తయి పదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా గ్రామపంచాయతీల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని సర్పంచులు, కార్యదర్శులు, అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన వస్త్రాలు బహుకరించి, ప్రశంసా పత్రాలను అందించారు. పల్లె ప్రగతి నివేదిక, గ్రామాల్లో జరిగిన అభివద్ధి కార్యక్రమాలు, ఆదాయం, వ్యయం, పల్లె ప్రగతి పనులపైన సర్పంచులు, కార్యదర్శులు వార్డ్ మెంబర్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీ సర్, ఎంపీడీవో, ఎంపీవో, అన్ని శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## సిఐటియు సీనియర్ నాయకులు కురివెళ్ళి రవి మృతి

వైరా టౌన్, జూన్ 15(మనం న్యూస్): అమరజీవి బందెల పాల్, ఐద్వా వైరా పట్టణ కమిటీ సభ్యురాలు బందెల అమృతమ్మ దంపతుల పెద్ద అల్లుడు సిఐటియు నాయకులు కురివేళ్ళి రవి(42) బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం వైరా మున్సిపాలిటీ పరిదిలోని సోమవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా మండలం కార్యదర్శి, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, సిఐటియు వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు గొల్లపూడి ప్రకాశరావు, హరి అప్పారావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు అమరజీవి కురివేళ్ళి రవి భౌతికకాయాన్ని సందర్శించి సిఐటియు జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరితో పాటు సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కమిటీ సభ్యులు చిన్న దానయ్య, చిన్న గోపతి శాఖా కార్యదర్శి బుర్రి గోపయ్య, వైరా మహిళా శాఖా కార్యదర్శి తోట కృష్ణవేణి, కౌన్సిలర్ దారెల్లి పవిత్ర కుమారి, పలువురు ప్రముఖులు, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

## సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



వైరా టౌన్, జూన్ 15(మనం న్యూస్) : సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాందాస్ నాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం ప్రజా సంక్షేమ కోసం మండుటెండలో పీపుల్స్ మార్చ్ పాద యాత్ర చేస్తున్నారని, వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసా దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పాలేటి నరసింహరావు,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ రాము, పల్లపు కొండలు, బొర్రా గోవిందారావు,గుల్లపుడి క్రిష్ణారావు,కన్నెగంటి నగేష్,పనితి శ్రీను,పఠాన్ అయుబ్ ఖాన్,షేక్ షకీల్,వైరా పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర గోపి,కోమరనేని కిరణ్, తోటకూర వీరబాబు,షేక్ అబ్జాల్,నడిపి,నారపోగు రవి,తాటి పుల్లయ్య,బుడిగి రమేష్, కంచ రవి, బసాటి ఆనంద్,గుసు రాధాకృష్ణ, కాకాటి ఏసు పాల్గొన్నారు.

## మండలంలో రేగా విస్తృత పర్యటన

- పారిశుధ్య కార్మికులకు సన్మానం
- పంచాయతీ భవనానికి శంకుస్థాపన



కరకగూడెం, జూన్ 15 (మనం న్యూస్): కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను సన్మానించారు. రఘునాథపాలెం గ్రామ పంచాయతీలో సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. సమ్మక్క సారక్క వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, తొలిత ఆలయ పూజారులు సాంప్రదాయ స్వాగతం పలికారు. కరకగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం, డంపింగ్ యార్డ్ రైతు వేదికలను ప్రభుత్వ నిర్మించిం దన్నారు. అనేక గ్రామాలలో ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతుందన్నారు. పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు, గ్రామాల అభివృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృడ సంకల్పంతో గ్రామాల స్వరూపమే మార్చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకట్ రెడ్డి, బూర్గంపాడు మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ సంజీవరెడ్డి, చిరంజీవి, సర్పంచులు, విశ్వనాథం, భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఎలిపెద్ది శైలజ మునీంద్ర, పోలబోయిన నరసింహారావు, పాప మ్మ, వసంత రావు, భూక్య భాగ్యలక్ష్మి, మండల నాయకులు ప్రజాప్రతినిదులు తది తరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ దృఢ సంకల్పం

- మారిన పల్లెల రూపురేఖలు
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, జూన్ 15(మనం బ్యూరో): అన్ని ప్రాంతాలు సమానంగా ప్రగతి సాధించాలనే ఉద్దేశంతోనే గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో గ్రామాల స్వరూపమే మార్చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం పల్లె ప్రగతి దినోత్సవంలో భాగంగా జిల్లాలో రఘునాధపాలెం మండలంలోని నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సూర్య తండా, పుటాని తండా, కొర్లబొడు తండా, బధ్యా తండా, జింకలతండా, హర్య తండా గ్రామాల్లో మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలు ఒక్కో భవనం రూ. 20 లక్షల మొత్తంతో నిర్మించనున్న ఆయా నిర్మాణ పనులకు గురువారం మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కేవలం ఎనిమిదేండ్లలోనే ఎంతో పురోగతి సాధించామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంతోపాటు కాల్వలకు మరమ్మతులు, చెరువుల పూడికలు చేయడంతో గ్రామాల్లో పుష్కలంగా త్రాగు, సాగు నీరందుతుందని, వలసలు వెళ్లిన వారు స్వగ్రామాలకు వచ్చి పని చేసుకుంటున్నారన్నారు. గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా, మండలంలోని 20 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నట్లు, ఇప్పుడు మొత్తం 37 గ్రామ పంచాయితీలు ఉన్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తాండాలను గ్రామ పంచాయితీలు మార్చి, గిరిజనుల తండాలకు గిరిజనులనే పాలకులుగా చేసిందన్నారు. తాండాలు, గూడెంలలో అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్తు, రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణలో మాదిరిగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ విధానం ఎక్కడా లేదన్నారు. లో-ఓల్టేజీ సమస్యలు అధిగమించేందుకు రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక సబ్‌స్టేషన్ను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మండలంలో 20 గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు కాగా, గురువారం 7 గ్రామ పంచాయతీ భవనాలకు శంఖుస్థాపన చేసుకున్నట్లు, మిగతా వాటికి ఈ నెల 17న చేపట్టే గిరిజనోత్సవం నాడు శంఖుస్థాపనలు చేయనున్నట్లు ఆయన అన్నారు. మారుమూల తాండాల్లో రోడ్లు అద్దాల్లా మెరుస్తున్నాయని, అన్ని చోట్ల అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని ఆయన తెలిపారు. పొలాలకు మట్టి రోడ్లతో దారులు నిర్మించుకున్నట్లు ఆయన అన్నారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మించుకొని ప్రారంభించుకున్నట్లు, అన్ని కార్యాలయాలు మండలంలోని ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ట్రాక్టర్, ట్యాంకర్, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, పట్టణంలో ఉన్న అన్ని సౌకర్యాలు గ్రామాలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల సర్పంచ్, ప్రజాప్రతినిధులను సన్మానించారు. గ్రామాల పారిశుధ్యంలో కీలక భూమిక పోషిస్తున్న పారిశుధ్య కార్మికులను ఉత్తమ సేవా సర్టిఫికేట్ తోపాటు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం దుస్తులు అందజేసి సఫాయి అన్న నీకు సలాం అన్న అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఎ పీవో గౌతమ్ పోట్రూ, డీఆర్డీఓ విద్యా చందన, డిపివో అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, డిసిఓ విజయ కుమారి, ఐటిడిఎ ఇఇ తానాజీ, డిఇ రాజు, ఎంపిడిఓ రామ కృష్ణ, తహసీల్దార్ నర్సింహారావు, ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



మధిర,జూన్15(మనం న్యూస్): మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా కేక్ ని కట్ చేసి భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ప్రత్యేకంగా తయారు చేయించిన కేక ని కట్ చేసి భట్టివిక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. లడక్ బజార్లో లడక్ బజార్ యూత్ కాంగ్రెస్ తరపున మహమ్మద్ రహీం ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మధిర పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్న వితరణ చేశారు. మధిర పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో జీవించాలని, కాంగ్రెస్ పార్టీని అధికారాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన ఆశయం నెరవేరాలని సాయిబాబా వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పేదలకు అన్న వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనాధని కుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తూమాటి నవీన్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల లాలయ్య, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, కోటా డేవిడ్ ,మాగం ప్రసాద్, బండారి నరసింహారావు కోట నాగరాజు,బుల్లెద్దు రాజేంద్ర ,గద్దల విజయ్, మోదుగు బాబు, ఆదిమూలం శ్రీనివాస రావు, మైలవరపు చక్రి, మొహమ్మద్ రహీం, మండల కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు, సంపసాల రామకృష్ణ, కరీముల్లా, ఐలూరు సత్యనారాయణ రెడ్డి, మదార్ సాహెబ్ ,ఉట్ల రాంబాబు మరియు వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మధిర జాఖీర్ హుసేన్ తబలా బాబురావు



మధిర ,జూన్ 15 (మనం న్యూస్): చిన్నప్పుడు నాన్న దండోరా డప్పుతో గ్రామవీధుల్లో చాటింపు దరువు వేస్తుంటే ఆ దరువుకు పులకరించి ఆకర్షితులై వాయిధ్య వస్తువులపై మక్కువ కలిగి క్లాస్ రూమ్ లో కూర్చేనే బల్లలే తప్పేటలుగా ఉపయోగించి దరువు నేర్చుకొని నేడు తబలా వాయిధ్య కళాకారుడుగా మన్ననలు పొందుతున్న నిరుపేద కళాకారుని జీవన చిత్రంపై మనం ప్రత్యేక కదనం. మధిరలో ఎస్సి కాలనీలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న అందరూ నీడ్స్ టైలర్ గా నీడ్స్ బాబురావు గా పిలవబడే మధిర మండల దెందుకూరు ఎస్సి కాలనీకి చెందిన గద్దల బాబురావు ఇంటర్ వరకు దెందుకూరు, మధిరలో పూర్తి చేశాడు. కుటుంబం పేదరికంలో మునిగి పోతున్న తరుణంలో టైలర్ గా నేర్చుకొని మధిర సీపీఎస్ రోడ్డు లో నీడ్స్ టైలర్ గా తాను ఎదగుతూ మరో నలుగురికి ఉపాధి నిచ్చేవారు బాబురావు. ఈ లోపులో పిల్లలు చదువులు అందరూ రెడీమేడ్ వైపు ప్రజలు అలవాటు పడటం టైలరింగ్ లో సరైనా ఆదాయం రాక తాను నేర్చుకొన్న తబలా, డోలాక్ కీ బోర్డు ద్వారా తానే ఒక మ్యూజికల్ నైట్ బృందం ను తయారుచేసి చిన్న చిన్న ఈవెంట్లు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బాబురావు తబలా వాయిధ్యం ప్రవృత్తిగా ఎంచుకోని వివిధ అధ్యాత్మిక కార్యక్రమాలకు వారు ఇచ్చిన పారితోషకం మీద పని చేస్తూ జీవనము గడుపుతున్నారు. బాబురావు పుట్టుక నుండి ఎడమ కాలు పోలియో వల్ల 60శాతం వికలాంగుడుగా ఉండి ఎక్కువసేపు నడవలేరు. తబలా డోలాక్ వాయుంచటంలో మంచి ప్రతిభ కనపర్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 5వేల కళా ప్రదర్శనలు చేసిన బాబురావుకు పేదరికం అను భవిస్తున్నారు. కనుక ప్రభుత్వం సూదుర ప్రాంతంనకు తబల వాయిధ్యమునకు వెళ్ళుటకు స్కూటర్ మంజూరు చేయించాలని, మ్యూజికల్ ఇనుస్ట్రుమెంట్ షాప్ పెట్టు కొనుటకు ఎస్సి కార్పొరేషన్ ద్వారా లోను మంజూరు చేయాలి అని బాబురావు ప్రభుత్వంను కోరుతున్నారు. తబలా వాయించటంలో సీనియర్ తబలా వాయిధ్య నిపుణులు జాకీర్ హుసేన్ ను ఆదర్శంగా తీసుకోని మంచి రిదమ్స్ వాయుంచటంలో ప్రతిభాశాలి బాబురావు అని గురువారం పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ దశాబ్ది వైద్య ఆరోగ్య ఉత్సావాల్‌లో ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలు మేరకు ప్రముఖ జానపద కళాకారుడు లంకా కొండయ్య బృందం ప్రదర్శన చేసిన జాలరి నృత్యం మైమింగ్ కూ తబలా సహా కారం అందించాడు. వైద్య అధికా రులు చేతులమీదుగా బాబురావును ఘనంగా దుశ్శలువాతో పొరస న్మానంచేసినారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్బారావు ,డావెంకటేష్, డా. సురేష్, డా. పృథ్వి, డా. వీర బాబు ,టీబీ సూపర్ వైజర్ సందీఫ్, డి ఇ ఓ కిరణ్ హెచ్ఎస్, లంకా కొండయ్య ,హెచ్ఎస్ వి భాస్కర్ రావు పాల్గొన్నారు.

## కరకగూడెం సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రేగా

కరకగూడెం, జూన్ 15 (మనం న్యూస్): కరకగూడెం మండలంలోని చిరుమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని పోలకమ్మ తోగు గ్రామానికి చెందిన కరకగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఊకే రామనాథం తండ్రియైన వీరయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాయం నరసింహారావు, ఎంపీపీ రేగా కాళిక, బూర్గంపాడు మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, అక్కిరెడ్డి వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ, సంజీవరెడ్డి, చిరంజీవి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## కమ్యూనిస్టు కార్యాలయాలు- పేదల సమస్యల పరిష్కార దేవాలయాలు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- మండల కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఏన్కూరు, జూన్ 15 (మనం న్యూస్): కమ్యూనిస్టు పార్టీల కార్యాలయాలు పేద ప్రజల సమస్యల పరిష్కార దేవాలయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యంతో నిర్మితమయ్యే కార్యాలయమని, దీనికి కమ్యూనిస్టు కార్యకర్తలందరు ఓనర్ లేనన్నారు. కార్యాలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని, విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా దేశంలో నరేంద్రమోదీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పేద ప్రజలు, రైతులు, కార్మికులను సంఘటితం చేసి సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపిని ప్రజలు తన్ని తరిమే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, రాజ్యాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. అందుకు కమ్యూనిస్టు కార్యాలయాలు ఒక ఉద్యమ దేవాలయాలుగా ప్రజలకు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు, నియోజకవర్గ కార్యదర్శి ఎర్ర బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, ఏన్కూరు మండల కార్యదర్శి జాగరమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రం, తెప్పల సత్యం, సీనియర్ నాయకులు మేడ భూషయ్య, నాయకులు తాళ్లూరి చలపతిరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరావు, రాంబాబు, నర్సయ్య, రమేష్, రమణయ్య, శ్రీరాములు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



అన్నపురెడ్డిపల్లి, జూన్ 15 (మనం న్యూస్): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో మధిర శాసనసభ్యులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 63వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం మన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రతో ప్రజల మన్నలని, సాధకబాదాలను తెలుసుకోవడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇనుగంటి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా పుల్లయ్య, ఇనపనూరి జమలయ్య, రుంజా బుచ్చమ్మ, వీరబోయిన వెంకటేశ్వర్లు,భూక్య చెన్నారావు,లకావత్ రాజు, మందపాటి వెంకటరెడ్డి,కోండ్రు రామకృష్ణ, సోయం వెంకటేశ్వ ర్లు,సోయం రాంప్రసాద్,నీలం వెంకటేశ్వర్లు, పామర్తి నరసిం హారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

● కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 15 (మనం న్యూస్): ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ద్వారా రూపొందించిన ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లను గుర్తిస్తే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎన్నికల అధికారులు, బీ.ఎల్ ఓ లతో పాటు రాజకీయ పార్టీల పాత్ర కూడా ఎంతో క్రియాశీలకమైనదని గుర్తు చేశారు. దీనివల్ల ఓటరు జాబితా పక్కాగా రూపకల్పన జరిగి ఎన్నికల సమయంలో ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన ఆవశ్యకతను గుర్తిస్తే, తమకు ప్రతిపాదనలు అందించాలన్నారు. వాటిని ఎన్నికల అధికారులచే పరిశీలన జరిపించి, సహేతుకమైన వాటిని ఆమోదిస్తూ మార్పులు, చేర్పులు చేస్తామని తెలిపారు. ఎక్కడైనా పోలింగ్ స్టేషన్



మార్చాల్సి ఉన్నా, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలను ప్రతిపాదించవచ్చని సూచించారు. అలాగే ఎక్కడైనా ఒక ప్రాంతానికి చెందిన ఓటర్లను సమీప పోలింగ్ బూత్ పరిధిలో కాకుండా వేరే దూర ప్రాంతంలోని బూత్ పరిధిలో ఓటరుగా చేర్చినట్లు గుర్తిస్తే, అలాంటి ఓటర్ల వివరాలను తమకు అందించాలని అన్నారు. జాబితాలో పేర్లు లేని ఓటర్ల వివరాలతో పాటు, ఓటరు గుర్తింపు కార్డులో ఫోటో సరిగా లేని వాటిని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరు పేరు ఉండడం, ఒక సెగ్మెంట్ ఓటరు పేరు మరో సెగ్మెంట్ ఓటరు జాబితాలో ఉండడం, ఇతరాత్ర మార్పులు, చేర్పుల గురించి కూడా తెలియజేయవచ్చని సూచించారు. వీటికి సంబంధించి జూలై 24 వ తేదీ లోపు తమకు ప్రతిపాదనలు అందిస్తే, వాటి ఆధారంగా సవరణలు చేసిన ఓటరు జాబితాతో ఆగస్టు 02 న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేస్తామని కలెక్టర్ వివరించారు. 2023 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తవుతున్న యువతీయువకుల పేర్లు, వివరాలను ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గందరగోళానికి ఆస్కారం లేకుండా పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన జరిగేలా తోడ్పాటును అందించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటరు జాబితాలో బోగస్ ఓటర్లు, డూప్లికేషన్ లకు తావులేకుండా పకడ్బందీ పరిశీలన జరపాలన్నారు. బూత్ లెవెల్ అధికారులతో నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన కార్యక్రమానికి కూడా సహకారం అందించాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గాల ఈఆర్ఓలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్ పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

దమ్మపేట, జూన్ 15(మనం న్యూస్): దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక విజయాలు సాధించిందని ఆయన తెలియజేశారు తదనంతరం వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు కరెంటు కోతలు విపరీతంగా ఉన్నాయని, నేడు 24 గంటలు కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. అలాగే 200 రూపాయలు ఉండే పెన్షన్‌ను 2 వేలకు, అదేవిధంగా వికలాంగులకు 3000 రూపాయలు ఇవ్వడం చాలా గొప్ప విషయం అని అన్నారు. రైతుబంధు, రైతు బీమా ఇచ్చి రైతులను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఎంపీపీ సోయం ప్రసాద్ వైస్ సర్పంచ్ దారా యుగంధర్ వార్డు మెంబర్లు పగడాల రాంబాబు కిన్నెర నాగరాజు రాజీని రాంబాబు పంచాయతీ సిబ్బంది పందేటి చెన్నారావు గొర్రెపాటి బసవయ్య గంగాధర్ రాఘవులు అన్నవరం సింగ్ రామకృష్ణ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు ఘన సన్మానం





భీంగల్, జూన్ 15 (మనం న్యూస్): భీంగల్ మండలం పురానిపేట్ గ్రామంలో పద్మ గంగా వీరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ, ఇంటర్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను గురువారం మెమొంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత జగదీశ్వర్ మాట్లాడుతూ 2010 సంవత్సరంలో చొక్కా రామయ్య చేతుల మీద ఈ ట్రస్ట్ ను ప్రారంభించామని అప్పటినుండి విద్య, ఆధ్యాత్మిక లపై సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒకటి తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ప్రభుత్వ, ప్రైవేట్ హై స్కూల్ పిల్లలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రతి సంవత్సరం ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక విషయంలో కూడా లింబాద్రిగుట్టపై జాతర సమయంలో భక్తులకు అన్నపానీయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఇవేగాకుండా ఈ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులను చదివిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గ ప్రసాద్, ఎంఈఓ స్వామి, జగదీశ్వర్ ,డాక్టర్ బసంత్ రెడ్డి, లక్ష్మయ్య రిటైర్డ్ ఎంఈఓ ,రుక్మయ్య రిటైర్డ్ టీచర్ శంకర్ రిటైర్డ్ టీచర్, నాగార్జున రిటైర్డ్ టీచర్ ,భూపతి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ట్రాన్స్‌కో ఏఈ గోవర్ధన్, పరమేశ్వర్, పద్మ గంగా వీరయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

కూసుమంచి, జూన్ 15(మనం న్యూస్): కూసుమంచి మండలం పోచారం గ్రామంలో 20లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేసినారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామసాయం బాలకృష్ణ, ఆత్మ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాసరావు, ఎంపిటీసీ అంజయ్య, ఎంపీడీవో ,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పల్లె ప్రగతి దినోత్సవం



నిజామాబాద్ రూరల్, జూన్ 15 (మనం న్యూస్): దశాబ్ది సంబురాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 530 గ్రామ పంచాయతీలలో గురువారం నిర్వహించిన తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమాలతో ఎటుచూసినా పండుగ వాతావరణం కనిపించింది. గ్రామ పంచాయతీలు, పల్లె ప్రకృతి వనాలు తదితర వాటిని మామిడాకులు, పూల తోరణాలతో అలంకరించారు. అందమైన రంగవల్లులతో ప ల్లెల్లోని వీధులు సాదరంగా స్వాగతం పలికాయి. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు నిశిత పర్యవేక్షణలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ విస్తృత ఏర్పాట్లు చేయడం పల్లె ప్రగతి సభల విజయవంతానికి దోహదపడింది. అధికారులు, సిబ్బందితో పాటు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎంతో ఉత్సాహంతో ర్యాలీగా తరలి వచ్చి పల్లె ప్రగతి దినోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామ పంచాయతీల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ధర్పల్లి లో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొనగా, సాటాపూర్ లో బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమిర్, నందిపేటలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్రావు భాగస్వాములయ్యారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు సమకూరిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు, మెరుగుపడిన మౌలిక వసతులు, సాధించిన ప్రగతితో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల వివిధ వర్గాల వారికి చేకూరిన లబ్ది గురించి వక్తలు వివరించారు. గ్రామస్థులతో కలిసి పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులను సందర్శించి పచ్చదనం, పరిశుభ్రతతో అలరారుతున్న పల్లెసీమల ముఖచిత్రాన్ని ప్రత్యక్షంగా చూపించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో వివిధ కార్యక్రమాల కింద వెచ్చించిన నిధులు, చేపట్టిన పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీలు గ్రామ కూడళ్లలో ప్రదర్శిస్తూ పారదర్శక తీరుతో ప్రజలకు వాస్తవ పరిస్థితిని వివరించే ప్రయత్నం చేశారు. పల్లెల పరిశుభ్రతలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సఫాయి కార్మికుల సేవలను కొనియాడుతూ సఫాయి అన్నా సలాం అన్న అని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కార్మికుల గౌరవాన్ని ఇనుమడింపజేశాయి. ప్రగతి బాటలో పయనిస్తున్న గ్రామ పంచాయతీలు ఇప్పటికే జాతీయ, రాష్ట్ర స్థాయిలో సాధించిన అవార్డుల గురించి తెలియజేస్తూ, పల్లెల సమగ్ర ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు పిలుపునిచ్చారు. పల్లెల పరిశుభ్రత, ప్రగతి కోసం విశేషంగా కృషి చేసిన మల్టీపర్పస్ వర్కర్ల సేవలకు గుర్తింపుగా వారిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే శానిటేషన్ విధులు నిర్వర్తిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి యూనిఫామ్, పాదరక్షలు, గ్లౌజులు, నూనె, సబ్బులు వంటి వస్తువులతో కూడిన జూట్ బ్యాగులను పంపిణీ చేశారు.

### హైదరాబాద్‌కు తరలివెళ్లిన ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులు

వివిధ అంశాల ప్రాతిపదికన జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన జీ.పీల సర్పంచులు జిల్లా పంచాయతీ అధికారిణి జయసుధ నేతృత్వంలో గురువారం ఉదయం హైదరాబాద్ కు తరలివెళ్లారు. జిల్లా నుండి మొత్తం 27 మంది సర్పంచులు, ఇద్దరు మల్టీ పర్పస్ వర్కర్లు ప్రత్యేక బస్సులో బయలుదేరివెళ్లారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వీరిని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, హరీష్ రావుల చేతుల మీదుగా సన్మానించేందుకు హైదరాబాద్ కు ఆహ్వానించారు.



# ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్ ద్వారా చేపట్టాలి

● అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఖమ్మం, జూన్ 15: ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్ ద్వారా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓసి లోని వివిధ కార్యాలయాలు పరిశీలించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఆరోగ్యశ్రీ, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ శాఖ, కలెక్టరేట్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా ఉపాధికల్పనాధికారి, జిల్లా టూరిజం అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, సెర్ప్ కార్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది వివరాలు, ఎవరు ఏ ఏ విభాగాల విధులు నిర్వర్తించేది అడిగి తెలుసుకున్నారు. పాత ఫైళ్లను నిబంధనల మేరకు ఖండనము చేయాలని, అవసరం లేని ఫైళ్లను తొలగించాలని అన్నారు. పాత ఫైళ్ళతో డస్ట్ ఏర్పడి, ఆరోగ్య సమస్యలు వస్తాయని, అనవసరంగా భద్రపర్చడంతో నిల్వ సమస్యలు వస్తాయని అన్నారు. రన్నింగ్ ఫైళ్లు, నిబంధనల మేరకు భద్రపర్చాల్సిన ఫైళ్లు మాత్రమే ఉండాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్ విభాగం, ఎన్నికల విభాగాల్లో ఇంటర్నెట్, పవర్ పాయింట్ల సమస్యలు పరిష్కరించినట్లు, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం లోపల మంచి వాతావరణం ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణా



సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, జూన్ 15 (మనం న్యూస్) : దమ్మపేట గ్రామంలో భరద్వాజ రాంబాబు – లక్ష్మి దంపతుల కుమారుడు సంతోష్ వివాహ వేడుకలో ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. ఎంఎల్ఏ వెంట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ దారా యుగంధర్,వార్డ్ మెంబర్ పగడాల రాంబాబు,పానుగంటి నాగేంద్ర, దమ్మపేట టౌన్ ఆఖిల పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,పానుగంటి చిట్టి బాబు,అబ్దుల్ జిన్నా, ,బెక్కం వెంకటేశ్వరరావు,,తదితరులు పాల్గొన్నారు.





## పల్లెల్లో పల్లెప్రకృతి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 15 (మనం న్యూస్): మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, హరితహారం కార్యక్రమాలు లాంటివి గ్రామపంచాయతీలలో సమగ్ర అభివృద్ధి చెందిందని, గ్రామపంచాయతీలు పారిశుద్ధ్య విషయంలో పారిశుద్ధ్య కార్మికులకు కీలకపాత్ర ఉందని, వారి వల్లే గ్రామపంచాయతీలు పరిశుభ్రంగా ఉన్నాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం, గౌరవించడం, మన సాంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నున్న బసవయ్య, బుజ్జి, ఎస్.కె రహీం, పంచాయతీ సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వస్తువుల కొనుగోలులో అవగాహన కలిగి ఉండాలి



భద్రాచలం, జూన్ 15(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వస్తువులు కొనుగోలులో వినియోగదారులు పాటించాల్సిన జాగ్రత్తలపై, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా తూనికల కొలతలు శాఖ అధికారి కె. మనోహర్ తెలిపారు. గురువారం భద్రాచలం పట్టణంలోని కూరగాయల మార్కెట్, చేపలు, మాంసపు మార్కెట్, పెట్రోల్ బంకులు, వ్యాపార దుకాణాలలో కొనుగోలులో వినియోగదారులు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూనికలలో మోసాలను అరికట్టేందుకు గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు కొనుగోలులో పాటించాలిల్సిన వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



ఖమ్మం, జూన్ 15(మనం బ్యూరో) : విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ రఘునాథపాలెం మండలం సూర్యా తండా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంత మంది పిల్లలు ఉన్నది, పిల్లలకు యూనిఫాం, పుస్తకాల పంపిణీ జరిగింది అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బేసిక్స్ చెప్పాలని, చదువుపై శ్రద్ధ కలిగేలా చూడాలని అన్నారు. పాఠశాలలో నమోదులు పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గ్రుడ్లు, సరుకులు పరిశీలించారు. మంచి సన్న బియ్యం వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. సరుకులు పూర్తిగా అయిపోయే వరకు చూడక, ముందస్తుగా తెచ్చుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సంద ర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పల్లె ప్రగతి



భీంగల్, జూన్ 15 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బాబాపూర్ గ్రామంలో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపి,ఎపి యం స్పెషల్ ఆఫీసర్ కుంట శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పడ్డ తర్వాత బాబాపూర్ గ్రామంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు జరిగాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 286 మందికి మాత్రమే అందే ఫించన్లు స్వరాష్ట్రంలో 565 మందికి అందుతున్నాయని తెలిపారు. గతంలో ఏడు లక్షల రూపాయల వరకు మహిళ సంఘాలకు అందించే రుణాలను సిఎం కెసిఆర్ 20 లక్షలకు పెంచారన్నారు. గ్రామ సర్పంచ్ అయేషా ఫిరదోస్ అతిక్ మాట్లాడుతూ కెసిఆర్ నేతృత్వంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. డంపింగ్ యార్డ్, వైకుంఠ దామం, నర్సరీ, అంతర్గత రోడ్లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు, మహిళలు, కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

# పల్లె ప్రగతితో తెలంగాణ పల్లెలు అద్భుతంగా అభివృద్ధి చెందాయి

- గ్రామాల రూపురేఖలు మారిపోయాయి
- అద్భుతమైన రోడ్లు, నాణ్యమైన కరెంటు సరఫరా
- అన్ని వర్గాలు క్షేమంగా బ్రతకాలనేదే కెసిఆర్ లక్ష్యం
- మంత్రి గంగుల కమలాకర్
- బోనాలు, బతుకమ్మలతో మంత్రికి స్వాగతం పలికిన మహిళలు





కొత్తపల్లి, జూన్ 15 (మనం న్యూస్) : పల్లె ప్రగతితో తెలంగాణ పల్లెలు అద్భుతంగా అభివృద్ధి చెందాయని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం చర బూత్కూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని జూబ్లీ నగర్ లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి, రూ.5 లక్షల తో నిర్మించిన ముదిరాజ్ భవనమునకు, 10 లక్షల వ్యయంతో నిర్మించిన పద్మశాలి భవనానికి మంత్రి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తరువాత గ్రామాలలో ఇలాంటి దుర్భర పరిస్థితి ఉండరాదని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం నిరంతరం కొనసాగించడానికి, గ్రామంలోని చెత్తాచెదారం సేకరించడానికి వాటిని తరలించడానికి గ్రామంలో మొక్కలు సంరక్షించడానికి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ ట్రాలీ, ట్యాంకర్‌ను సమకూర్చడం జరిగిందన్నారు. సేకరించిన తడి చెత్తను కంపోస్ట్ గా మార్చడానికి పొడి చెత్తను నిర్వహించడానికి ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ రూప కల్పన చేసి ఇంటింటికి నల్ల ద్వారా శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం తో కొత్త విద్యుత్ స్తంభాలు అమర్చి, వంగిపోయిన తుప్పు పట్టిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశామ న్నారు. ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ప్రతి 500 జనాభాకు ఒక మల్టీ పర్పస్ వర్కర్ ను నియమి ంచడంతోపాటు వారి వేతనాలను రూ 8500 పెంచడం జరిగింద న్నారు. గతంలో బీడుభూములు, నెర్రెలు బారిన చెరువులు ఉండేవని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో మండుటెండల్లో సైతం నీళ్లు మత్తడి దూకుతున్నాయని అన్నారు. అన్ని వర్గాలు క్షేమంగా బతకాలనే ఉద్దేశంతో కెసిఆర్ రైతుబంధు, రైతు బీమా, సకాలంలో ఎరువులు, దళిత బంధు, యాదవులకు గొర్రెలు, మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు, కులవృత్తులకు అనేక పథకాలు ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసన సభ్యులు రసమయి బాలకిషన్, ఎంపీపీ టి.లక్ష్మ య్య, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ డి రమణారెడ్డి,రుద్ర భారతి, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డిఆర్‌డిఓ శ్రీలత, పంచాయతీ ఈ ఈ శ్రీనివాసరావు, జడ్పిటిసి, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ప్రసవాల శాతం పెంచేలా కృషి చేయాలి

- హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



చందుర్తి, జూన్ 15 (మనం న్యూస్) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత ప్రసవాలు పెంచేలా సిబ్బంది కృషి చేయాలని, గర్భిణీ స్త్రీలలో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌తో కలిసి చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్‌ల వారీగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 10 సబ్ సెంటర్ల వారీగా గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత డెలివరీలు, క్షయ వ్యాధి బాధితుల గుర్తింపు, తదితర అంశాలను ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా హైరిస్క్ కేసులకు అధిక ప్రాధాన్యతనిచ్చి, బాధిత గర్భిణీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు జిల్లా ఆసుపత్రికి దగ్గరుండి తీసుకురావాలని సూచించారు. రక్తహీనత లోపాన్ని నివారించేందుకు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకునేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి అవసరమైన చికిత్స, మందులు అందించాలని ఆదేశించారు. గత నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వంద శాతం ప్రసవాలు జరిగేలా కృషి చేసిన సనుగుల, మూడపల్లి సబ్ సెంటర్ల ఏఎన్ఎం లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిపి లావణ్య, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు, ఉప వైద్యారోగ్య అధికారులు శ్రీరాములు, రజిత, ఇమ్యూనైజేషన్ అధికారి మహేష్, మెడికల్ ఆఫీసర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కలెక్టర్ వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎస్ఆర్ నిధులతో పాటు 5 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రంలో నీటి సరఫరా, కాంపౌండ్ వాల్, శానిటరీ, గేట్, తదితర సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. పునరుద్ధరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఐదు రోజుల్లోగా ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు, పంచాయితీరాజ్ ఈఈ సూర్య ప్రకాష్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాంరెడ్డి, మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# భళా గిరి బిడ్డలు...!!








- రాష్ట్రస్థాయి ర్యాంకులు
- భద్రాచలం గిరిజన గురుకులం బాలికల ప్రతిభ
- భారీనగదు పురస్కారానికి ఎంపిక
- 17న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఘన సన్మానం

భద్రాచలం, జూన్ 15 (మనం న్యూస్) : గిరిజన బాలికలు తమ ప్రతిభ చాటారు. గిరిజన గురుకులాలను అగ్రస్థానంలో నిలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు సవాలు విసిరారు. డాక్టర్ కోర్స్ ల్లోనే కాదు, అన్ని కోర్సుల్లో విజయ బావుటా ఎగురవేశారు. రాష్ట్రస్థాయి ర్యాంకుల కైవసం చేసుకుని తమ సత్తా చాటారు. భద్రాచలం గిరిజన గురుకులంలో చదివిన గిరిజన బాలికలు మరోసారి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభ పాఠవాలు ప్రదర్శించి అత్యున్నత పురస్కారాలకు నోచుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు...

ఎన్ ఐ టి, ఇంటర్ లో అత్యున్నత మార్కులు కైవసం చేసుకుని తమ సత్తా చాటిన భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు ప్రత్యేక నగదు పురస్కారం, సన్మానం అందుకోనున్నారు. ఇందుకు సంబంధించి తమ విద్యార్థినిలకు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ప్రత్యేక ఆహ్వానం అందినట్లు భద్రాచలం గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు వెల్లడించారు. ఈ నెల 17న హైదరాబాద్ రవీంద్రభారతిలో వీరికి నగదు పురస్కారంతోపాటు, సన్మానం కూడా చేయనునట్లు తెలిపారు. గత ఏడాది భద్రాచలం గిరిజన గురుకులంలో చదివిన పి.చందన ప్రస్తుతం ఎన్ఐటి అమీర్పూర్ లో చదువుతోందని ఈ విద్యార్థినికి రూ.40,000 నగదు, ల్యాప్టాప్, బి ప్రియాంక ఎన్ఐటి రూర్కెలాలో చదువుతుందని ఈ విద్యార్థినికి కూడా రూ.40,000 ల్యాప్టాప్ ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. హెచ్ఈసిలో గురుకులం టాపర్‌గా ఎస్ టి విభాగం నుంచి జే నవ్య 959/1000 కు రూ.25000, ఏటీలో టాపర్గా వచ్చిన టి కీర్తనకు 971/1000, రూ.25000, సిఎస్ లో టాపర్ గా వచ్చిన కే త్రిష 986/1000 కు రూ.25000, ఐ ఎమ్ లో టాపర్గా వచ్చిన ఎస్. సౌభాగ్య 975/1000కు రూ.25000, పి.ఎస్.టి. టి గ్రూపులో టాపర్ గా వచ్చిన ఎస్.మల్లేశ్వరి 976/1000కి రూ.25000 నగదు పురస్కారం ను, సన్మానమును అందుకోనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గౌతమ్ పోట్రు భద్రాచలం ఐటిడిఏ,ఏపిఓ జనరల్, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, డి.డి డేవిడ్ రాజ్, కళాశాల స్టాప్ సహాయ సహకారాలతో తమ కళాశాల పిల్లలు అత్యున్నత మార్కులు కైవసం చేసుకుని,అగ్రభాగాన నిలిచారని ప్రిన్సిపాల్ ఎం. దేవదాస్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.



## భట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాయల

నేలకొండపల్లి, జూన్ 15(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్కకు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 91వ రోజు నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్ర శిబిరం వద్ద సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రీ పోతుల అంజని, ఓబీసీ నాయకులు బోయిన వేణు పాల్గొన్నారు.

## రత్నాపూర్‌లో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం



రామగిరి, జూన్ 15 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం జరిగింది. పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి, పారిశుద్ధ్య, గ్రామ పంచాయతీ సిబ్బందిని, వైద్య, ఏఎన్ఎం,ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. పారిశుద్ధ్య, పంచాయతీ సిబ్బందికి పరిశుభ్రత సామానులు (సబ్బులు, నూనె, దుస్తులు) సామాన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,ఏఈవో గుడికందుల అరవింద్,వార్డ్ సభ్యులు బొంగురాల రవి,కుంట సదాలక్ష్మి,కో ఆప్షన్ సభ్యులు వేగోళపు మల్లాగౌడ్,పంచాయతీ సెక్రెటరీ పెండ్లి రమ్య, బాద్రపు ప్రశాంత్‌రావు,సందవేన జ్యోతి,కుమార్,గుండ రాధాయ్య, బాద్రపు కృష్ణమూర్తి, దాసరి మల్లీ, మెట్టు వెంకటేశం, బెజ్జాల రాజయ్య, జక్కుల రాజయ్య, బెజ్జల బాణయ్య,మహిళలు భారీగా పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం



కాల్వశ్రీరాంపూర్,జూన్ 15 మనం న్యూస్ : మండలంలోని మల్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన 2006,2007 పూర్వ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన, ఉపాధ్యా యులు, విద్యార్థి పంది అశోక్,భార్య రమ్య వ్యక్తి గత కారణాలతో చనిపోగా అలాగే గడ్డం భాగ్యలక్ష్మి భర్త వెంకటస్వామి అనారోగ్యం కారణాల వలన చనిపోగా ఇరువురికి పాప,బాబు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరి ఆర్థిక ఇబ్బందులు చూసిన ఉపాధ్యాయులు 22000 రూపాయలు నగదు ఆర్థిక సాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఉపాధ్యాయులకు గ్రామప్రజలు కృతజ్ఞతలు ఈఅ కార్యక్రమంలో ఆర్థిక సహాయం చేసి ఉపాధ్యాయులు ఎస్,మధుసూధన్, రాజేశ్వర రావు, మధు ప్రమోద్,మధు శ్యాం సుందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సబితా, స్రవంతి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మల్లయ్య, శ్రీనివాస్, రమేష్, శ్రీనాథ్, పూర్వ విద్యార్థులు బసవత్తుల జ్ఞానేంద్ర చారి పిన్నింటి విష్ణువర్ధన్ రెడ్డి అంబాల కుమార్,ఆరెల్లి శ్రీనివాస్, మహేష్, రాజేందర్, మునేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 500 మొక్కలు నాటడానికి గుంతలు తవ్వకం

- పనులు పరిశీలించిన సర్పంచ్ పల్లె ప్రతిమ



రామగిరి,జూన్ 15 మనం న్యూస్ : సింగరేణి భూనిర్వాసిత రత్నాపూర్ నుండి రాంనగర్ మధ్య రోడ్డుకు ఇరుపక్కల మొక్కల పెంచడానికి సింగరేణి యజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు గుంతల తవ్వకాలను పరిశీలించారు. ఆర్జీ-3 సింగరేణి యాజమాన్యం రేమిడేషన్ ప్లాన్‌లో భాగంగా 500 మొక్కలు పెంచాలని నిర్ణయించారు. ఆర్జీ-3 జీఎం ఐత మనోహర్ ఆధ్వర్యంలో ఫారెస్టరీ డీజీఎం భానోత్ కర్ణనాయక్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. వర్షం పడేలోపు ఈ గుంతలను ముందస్తు ప్రణాళిక ద్వార తవ్వి,మొక్కలు నాటడం జరుగుతుందని సర్పంచ్ పల్లె ప్రతిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్‌రావు,వార్డ్ మెంబర్ బొంగురాల రవి, బాద్రాపు కృష్ణ, కనవేన సది,బర్ల శ్రీకాంత్,జక్కుల శివ, బొజ్జపల్లి సాయి, ఎరుకలి బక్కయ్య, ముక్కెర ర ంజిత్, లక్ష్మారెడ్డి, కాంట్రాక్టు సూపరివైజర్ యాసీన్ పాల్గొన్నారు.

## మానకొండూరులో దశాబ్ధి ఉత్సవాల ర్యాలీ



మాన కొండూరు, జూన్ 15 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మానకొండూరు మండల కేంద్రంలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గ్రామ పంచాయితి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ స్థాయి అన్నిశాఖల ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు శేఖర్ గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు గడ్డం సంపత్, బోడ రాజశేఖర్, దుబ్బాసి అవినాష్, కొత్తకొండ నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు ఎద్దు సతీష్, దండు రాములు, ఆరెపల్లి కిరణ్, పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు



మంథని, జూన్ 15 మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్నోదాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం గ్రామపంచాయతీలో పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,అధికారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పల్లెప్రగతి గురించి గ్రామంలోని ప్రజలకు వివరించారు. అనంతరం సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు చేతుల మీదుగా జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. గ్రామ సభ నిర్వహించి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను గ్రామ ప్రజలకు వివరించారు. సర్పంచ్ చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులు శ్రీనివాస్, రాజయ్యలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి బట్టలు, పారిశుద్ధ్య నిర్వహణ సామాన్లు,నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు, గ్రామ వ్యవసాయ అధికారి మురళి, గ్రామపంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్, వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ పలెఎల స్వప్న, వివోఏ కళ్యాణి, వివో అధ్యక్షురాలు రజిత,అంగన్వాడి టీచర్ శారధ, ఏఎన్ఎం స్రవంతి,ఆశా వర్కర్ సునీత,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు




జగిత్యాల ప్రతినిధి, జూన్ 15 (మనం న్యూస్) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జిల్లా జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల అధికారుల నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 14 వ రోజున పల్లె ప్రగతి కార్యక్రమాలను జిల్లాలోని 380 గ్రామ పంచాయతీ పరిధిలో మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా, మండల, స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వేయి మంది ముఖ్యులు, ప్రజా ప్రతినిధులు, 50 వేల మంది ప్రజలు హాజరైనట్లు, ప్రజా ప్రతినిదులు, ప్రజల సహకారంతోనే ప్రభుత్వం సంకల్పించిన కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, వెల్గటూర్ మండలం అంబారిపేట, గొల్లపల్లి మండలం ఇబ్రీవాంపట్నం గ్రామంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మంత్రి వెంట ఏమెల్సీ ఎల్.రమణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ డి.వసంత, ఇతర ప్రజా ప్రతినిధులు జగిత్యాల గ్రామీణ మండలం గొల్లపల్లే గ్రామంలో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొని, 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనం, 5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసారు. మెట్ పల్లి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు , స్థానిక ఆర్డీఓ వినోద్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి విట్టంపేట, వెల్లుల గ్రామ పంచాయతీల్లో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనము ప్రారంభోత్సవం, ట్రాక్టర్ పంపిణీ చేశారు. ప్రజల సహకారంతోనే ప్రభుత్వం ఆశించిన ప్రగతి సాధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మిగతా దశాబ్ది ఉత్సవాలలో మరింత ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ఆసియా కప్ షెడ్యూల్ ఇదే..

## ఒకే గ్రూపులో భారత్, పాకిస్తాన్.. ఫ్యాన్స్‌కు పండగే!




చాలా వివాదాల తర్వాత ఆసియా కప్ 2023కి ముహూర్తం ఖరారైంది. ఈ టోర్నీ ఆతిథ్య హక్కులను పాకిస్తాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ దేశానికి తమ జట్టును పంపించడం కుదరదని బీసీసీఐ తేల్చి చెప్పింది. భారత్, పాక్ మధ్య సంబంధాలు బాగలేని ఈ తరుణంలో టీమిండియాను భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్ పంపడం కుదరదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో చాలా గొడవ జరిగిన తర్వాత పాకిస్తాన్ కొత్త ఆలోచన చేసింది. ఈ టోర్నీని హైబ్రీడ్ మోడల్లో నిర్వహిస్తామని, కొన్ని మ్యాచులు తమ దేశంలో నిర్వహించి, మరికొన్నింటిని యూఏఈలో ఏర్పాటు చేస్తామని తెలిపింది. దీనిపై కూడా బీసీసీఐ అంత ఆసక్తి చూపలేదు. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ), బీసీసీఐ మధ్య చాలా గొడవ జరిగింది. ఆ దేశ మాజీలు, ఈ దేశ మాజీలు కూడా ఈ విషయంపై రకరకాల కామెంట్లు చేశారు. ఇలాంటి సమయంలో హైబ్రీడ్ మోడల్కు ఆమోదం తెలుపుతున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) తాజాగా ప్రకటించింది. అయితే పాక్ ఆవల జరిగే మ్యాచులను యూఏఈలో కాకుండా శ్రీలంక లో నిర్వహించాలని షరతు పెట్టింది. దీనికి పీసీబీ కూడా ఆమోదం తెలిపింది. దీంతో ఇప్పుడు ఆసియా కప్ షెడ్యూల్ను ఏసీసీ ప్రకటించింది. దీని ప్రకారం, ఆగస్టు 31న ఈ టోర్నీ మొదలవుతుంది. సెప్టెంబరు 17 వరకు ఈ మ్యాచులు ఉంటాయని తెలిపింది. ఈ టోర్నీలో మొత్తం 6 జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ ఆడుతున్నాయి. నేపాల్ తొలిసారి ఈ టోర్నీ ఆడేందుకు అర్హత సాధించింది. వీటిని రెండు గ్రూపులుగా విడగొడుతారట. ఈ రెండు గ్రూపులలో టాప్-2 స్థానాల్లో నిలిచిన జట్లు.. టోర్నీలో ముందడుగు వేస్తాయి. ఒక గ్రూప్లో భారత్, పాకిస్తాన్, నేపాల్ ఉండగా.. మరో గ్రూపులో డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ఉన్నాయి. మొత్తం 13 మ్యాచులు జరిగే ఈ టోర్నీలో కేవలం నాలుగు మ్యాచులే పాకిస్తాన్లో జరుగుతున్నట్లు తెలుస్తోంది. మిగతా 9 మ్యాచులకు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. ఏడాది చివర్లో వన్డే వరల్ కప్ ఉన్న నేపథ్యంలో ఆసియా కప్ మ్యాచులు కూడా వన్డే ఫార్మాట్లోనే జరగనున్నాయి.

# మరో క్రిప్టిక్ పోస్ట్ పెట్టిన కోహ్లీ..

ఆసీస్‌తో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత జట్టు చిత్తుగా ఓడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి చాలా మంది మాజీలు, ఫ్యాన్స్ అందరూ టీమిండియాను తిట్టిపోస్తున్నారు. అసలు సిసలు మ్యాచుల్లో చేతులెత్తేయడం భారత జట్టుకు అలవాటైపోయిందని విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీపై కూడా విమర్శలు వస్తున్నాయి. అతను అవుటైన విధానాన్ని అంద రూ తప్పుబడుతున్నారు. జట్టు చాలా కష్టాల్లో ఉండగా ఆఫ్స్టంప్ ఆవల పడిన బంతిని ఆడబోయిన కోహ్లీ పెవిలియన్ చేరాడు.

# బుమ్రా రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్..

## ఆ టోర్నీలో బుమ్రా, అయ్యర్ ఆడతారట!




భారత క్రికెట్ అభిమానులకు శుభవార్త. టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా రీ ఎంట్రీ డేట్ ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది. ఈ స్టార్ ప్లేయర్ వెన్నుగాయంతో చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. గతేడాది ఆసియా కప్కు ముందు గాయం నుంచి కోలుకున్నట్లే కనిపించిన బుమ్రా.. ఆసీస్తో సిరీస్లో నొప్పితో విలవిల్లాడాడు. దీంతో అతను ఆసియా కప్ టీ20, టీ20 వరల్ కప్ రెండూ ఆడలేదు. ఆ తర్వాత జరిగిన శ్రీలంక, కివీస్ సిరీసులకు కూడా దూరంగానే ఉన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, ఐపీఎల్ 2023, డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా ఆడలేదు. ఈ నెల మార్చిలో న్యూజిల్యాండ్లో శస్త్రచికిత్స చేయించుకున్న అతను.. నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్నాడు. అతనితోపాటు టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ కూడా అక్కడే ఉన్నాడు. అతను కూడా వెన్నునొప్పితో ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్టులో అతను ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. అనంతరం లండన్లో శస్త్రచికిత్స చేయించుకున్న అయ్యర్ కూడా ఎన్సీయేలోనే ఉన్నాడు. వీళ్లిద్దరూ వేగంగా కోలుకుంటున్నట్లు ఎన్సీయే ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. బుమ్రా, అయ్యర్ ఇద్దరూ కోలుకుంటున్నారని, అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది ఆగస్టు 31న ప్రారంభమయ్యే ఆసియా కప్లో వీళ్లిద్దరూ ఆడే అవకాశం ఉందని తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం బుమ్రా తన సోషల్ మీడియాలో క్రికెట్ షూస్ ఫొటో షేర్ చేశాడు. అప్పటి నుంచే అతను మళ్లీ బౌలింగ్ మొదలు పెట్టినట్లు వార్తలు వినిపించాయి. బుమ్రా, అయ్యర్ కనుక జట్టుతో చేరితే వన్డే వరల్ కప్లో భారత జట్టు బలం రెట్టింపు అవుతుందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. బుమ్రా లేకపోవడం వల్లనే టీ20 వరల్ కప్, డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత్ ఓడిపోయిందనే వాళ్లు కూడా చాలా మందే ఉన్నారు. మరి వీరి పునరాగమనంతో అయినా భారత జట్టు తలరాత మారుతుందేమో చూడాలి.




# నా ప్లేస్‌లో రహానే అయితే ఓకే.. విజయ్ శంకర్‌ను ఎలా ఆడిస్తారు?

## అంబటి రాయుడు

ఇటీవల అన్ని రకాల క్రికెట్కు గుడ్ బై చెప్పేసిన టీమిండియా వెటరన్, ఐపీఎల్ స్టార్ అంబటి రాయుడు సంచలన విషయాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒక ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్లో జరిగిన ఎన్నో విషయాల గురించి రాయుడు మాట్లాడాడు.వీటిలో 2019 వరల్ కప్ జట్టులో అతన్ని సెలెక్ట్ చేయకపోవడం కూడా ఒకటి. ఆ వరల్ కప్కు ముందు టీమిండియా నాలుగో స్థానంలో రాయుడు చక్కగా రాణించాడు. అయితే సరిగ్గా టోర్నీకి ముందు జరిగిన రెండు, మూడు మ్యాచుల్లో ఫెయిలయ్యాడు. అంతే వరల్ కప్ ఆడే జట్టులో అతన్ని ఎంపిక చేయలేదు. తనకు ఈ విషయం తెలిసి షాకయ్యానని చెప్పిన రాయుడు.. కావాలనే తనను ఎంపిక చేయలేదంటూ పరోక్షంగా అప్పటి చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ఆరోపణలు చేశాడు. అలాగే తన స్థానంలో విజయ్ శంకర్ను ఆడించడంపై కూడా రాయుడు ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. 'నన్ను తప్పించినప్పుడు అజింక్య రహానే వంటి ఆటగాళ్లను సెలెక్ట్ చేస్తే అర్థం చేసుకోవచ్చు. అనుభవం, సీనియారిటీ ఉన్న ప్లేయర్ను ఎంపిక చేస్తే అక్కడ అసలు చర్చే లేదు. అందరూ భారత్ గెలవాలనే అనుకుంటారు కదా. అసలు నన్ను ఎందుకు సెలెక్ట్ చేయలేదనే కారణం కూడా ఎవరికీ తెలీదు. ఆ సెలెక్ట్ చేసిన వాళ్లే అది చెప్పాలి' అన్నాడు. అందరూ విజయ్ శంకర్ను విమర్శించారని, కానీ తనకు మాత్రం అతనిపై ఎలాంటి కోపం లేదని రాయుడు చెప్పాడు. 'విజయ్ శంకర్ ఏం చేస్తాడు చెప్పండి. తన ఆట తను ఆడుకుంటూ ఉన్నాడు విజయ్. అసలు అతన్ని ఎలా సెలెక్ట్ చేశారో అర్థం కాలేదు. ఆరు, ఏడో నంబర్లో ఆడే ప్లేయర్ను సడెన్గా నాలుగో స్థానంలో ఆడటానికి ఎలా సెలెక్ట్ చేస్తారు? అది వరల్ కప్ అనుకున్నారా? లేదంటే లీగ్ మ్యాచ్ అనుకున్నారా?' అని ప్రశ్నించాడు.



# మళ్లీ తల్లి కాబోతున్న కాజల్!

బ్యూటిఫుల్ హీరోయిన్ అందాల చందమామ కాజల్ అగర్వాల్ ఒకప్పుడు సౌత్ ఇండియాను అందంతో చక్రం తిప్పింది.. అస్సలు గ్యాప్ లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వచ్చింది.. అయితే ఈ అమ్మడు తెలుగు, తమిళ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది.. కేరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే ముంబైకి చెందిన వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లూను వివాహం చేసుకోబోతున్నట్లు ప్రకటించింది. చెప్పినట్లుగానే గౌతమ్ కిచ్లూతో కరోనా సమయంలో ఏడడుగులు వేసింది.. ఆ తర్వాత ఏడాదికి పైగా సినిమాలకు దూరంగా ఉంది.. ఓ బిడ్డకు తల్లి కూడా అయ్యింది.. కాజల్-గౌతమ్ కిచ్లూ దంపతులు తమ ముద్దుల తనయుడికి నీల్ కిచ్లూ అంటూ నామకరణం కూడా చేశారు. బిడ్డ పుట్టిన నాలుగు నెలలకే కెరీర్ పై ఫోకస్ పెట్టిన కాజల్.. మళ్లీ ఫిట్ గా మారి సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటోంది.. గతంలో అంత జోరుగా అవకాశాలు దక్కకపోయినా కూడా .. సీనియర్ హీరోల సరసన నటించే అవకాశాలను అందుకుంటుంది.. ప్రస్తుతం తెలుగులో కాజల్ అగర్వాల్ బాలకృష్ణ సరసన భగవంత్ కేసరి సినిమాలో నటిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల కీలక పాత్ర పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం దసరా కానుకగా విడుదల కానుంది. అలాగే కోలీవుడ్ లో కమల్ హాసన్ తో ఇండియన్ 2లో నటిస్తోంది.. ఈ సినిమా కూడా దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుంది.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇది ఇలా ఉండగా.. ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.. అదేంటంటే.. కాజల్ రెండోసారి ప్రెగ్నెంట్ అయిందట. భర్త గౌతమ్‌కు పిల్లలంటే చాలా ఇష్టమట. అందుకే నీల్ తర్వాత మరొక బిడ్డను కనాలని కాజల్ భావించిందట. ఇక నీల్ కు ఏడాది నిండటంతో కాజల్ మళ్లీ గర్భం దాల్చిందని నెట్టింట ఓ న్యూస్ వైరల్ గా మారింది.. అలాగే ఇక సినిమాలకు కూడా ఫుల్ స్టాప్ పెడుతున్నట్లు వార్తలు కూడా మరోవైపు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి.. అందుకే ఉన్న సినిమాలను త్వరగా పూర్తి చెయ్యాలనే ఆలోచనలో ఉందట.. కొత్త సినిమాలకు సైన్ కూడా చెయ్యలేదు.. మరి ఇందులో నిజమెంత ఉందో తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చెయ్యాల్సిందే..

మనం సినిమా
manamcinema

# జై హనుమాన్.. ఆదిపురుష్ థియేటర్లలో..

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ రాముడిగా చేస్తున్న లేటెస్ట్ మూవీ ఆదిపురుష్. ఈ సినిమా జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు రూ.600 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టు గానే ట్రైలర్, సాంగ్స్ ఉండటంతో సినిమాను చూసేందుకు ఆడియన్స్ ఎగబడుతున్నారు. ఇక ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో.. ఆదిపురుష్ ప్రదర్శిస్తున్న ప్రతీ థియేటర్‌లో, ప్రతీ షో కి ఒక సీట్ ను హనుమాన్ కోసం వదిలేయాలని యూనిట్ సూచించిన సంగతి తెలిసిందే. దీనికి ఆడియన్స్ నుండి కూడా భారీ స్పందన వచ్చింది. ఇక తాజాగా హనుమాన్ కోసం ఏర్పాటు చేసిన ఒక సీట్ నెట్టింట వైరల్ గా మారింది. ఈ ఫొటోలో సినిమాలో హల్ ఒక సీట్ పై హనుమంతుని రూపం ఉన్న శాలువా కప్పి ఉంది. ఇది ఆదిపురుష్ సినిమా ప్రదర్శనలో భాగంగా హనుమాన్ కోసం వదిలేసినా సీట్ అంటూ తెగ ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ ఫొటో కాస్తా క్షణాల్లో వైరల్ గా మారింది. అంతేకాదు హనుమంతుని పక్క సీటు కోసం కూడా చాలా డిమాండ్ ఏర్పడింది. ఇందుకోసం వేళల్లో ఖర్చు చేస్తున్నారు ఆడియన్స్.



# ప్రెగ్నెన్సీ అని చెర్రీకి చెప్పా.. అలా చేయొద్దన్నాడు : ఉపాసన

మోస్ట్ బ్యూటీఫుల్ కపుల్స్లో ఒకరు. ఈ జంటకు పెళ్లయిన 11 ఏళ్లకు మొదటి బిడ్డకు స్వాగతం పలకనున్నారు. త్వరలోనే ఉపాసన బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ సందర్భంగా చాలా ఏళ్ల తర్వాత మెగా ఇంట్లో సందడి నెలకొంటోంది. గతేడాది డిసెంబర్లో ఉపాసన గర్భం ధరించినట్లు అధికారికంగా వెల్లడించింది మెగా ఫ్యామిలీ. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఉపాసన తన భర్త రామ్ చరణ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. అంతే కాకుండా ప్రెగ్నెన్సీ గురించి చెప్పినప్పుడు చెర్రీ ఎలా రియాక్ట్ అయ్యాడో వెల్లడించింది. ఉపాసన మాట్లాడుతూ.. 'నాకు ప్రెగ్నెన్సీ వచ్చిందని అనుకుంటున్నా అని చెర్రీతో చెప్పా. ఆ విషయం చెప్పగానే.. దీనిపై ఎక్కువగా ఎగ్జైట్ అవ్వకు, ప్రశాంతంగా ఉండు. ఒకసారి మనం పరీక్షలు చేయిద్దాం. ఆ తర్వాత అన్ని పరీక్షల్లో బాగానే ఉందని తెలిశాకే చెబుదాం. అప్పుడే సంబరాలు చేసుకుందామని చెప్పాడు. అందుకే నేను రామ్ని ఎక్కువగా ఆరాధిస్తా. అతని వల్లే నా జీవితంలో ఇంత ప్రశాంతంగా, మరింత ఉత్సాహం గా ఉన్నా. నా భావాలను వ్యక్తపరచడం నాకు చాలా ఇష్టం. చెర్రీ తనదైన శైలిలో ఏ పనైనా ప్రశాంతంగా చేస్తాడు.' అని అన్నారు. ఆ తర్వాత ప్రెగ్నెన్సీ విషయాన్ని ఉపాసన, చెర్రీతో చిరంజీవి కుటుంబ సభ్యులు డిసెంబర్లో రివీల్ చేశారు. అనంతరం హైదరాబాద్, దుబాయ్లలో ఉపాసనకు బేబీ షవర్ వేడుక నిర్వహించారు. కాగా.. రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ తర్వాత శంకర్ దర్శకత్వంలో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు గేమ్ ఛేంజర్ టైటిల్ ఖరారు చేయగా.. బాలీవుడ్ భామ కియారా అద్వానీ జంటగా కనిపించనుంది. ఆర్ఆర్ఆర్ తర్వాత నటిస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.